# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 17, సెప్టెంబర్ 2024 | 16 పేజీలు


## ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్



16లో...

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త : ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుటకు ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.

## తెలంగాణ విమోచన దినోత్సవాలు నిర్వహిస్తే నేనే పాల్గొంటా




2లో...

- ఆరు గ్యారంటీలపై డైవర్ట్ చేసేందుకు రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు
- మోదీ జన్మదినాన విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలి
- ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం జరుపుకోవాలి
- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

కరీంనగర్ ప్రభాతవార్త: తెలంగాణ ప్రజా పాలన దేనికోసం? ఎవరికి భయపడి? తెలంగాణ విమోచన దినోత్సవం పేరుతో అధికారికంగా ఎందుకు ఉత్సవాలు నిర్వహించడం లేదు? కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు.

- మళ్లీ రావయ్య అంటూ భక్తుల వీడ్కోలు
- కన్నులపండువగా గణనాథుల శోభయాత్ర
- నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన బండి సంజయ్, సీపీ అభిషేక్‌మహంతి
- భారీ పోలీస్ బందోబస్తు



## గంగమ్మ ఒడిలోకి గణపయ్య

2 లో..

మానకొండూర్, ప్రభాతవార్త : మండల వ్యాప్తంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా ముగిశాయి. భక్తుల కోర్కెలు తీర్చేందుకు ధివినుండి భువికి దిగివచ్చి నవరాత్రులు భక్తులచే విశేష పూజలు అందుకున్న గణనాథుడు మళ్లీ వచ్చే సంవత్సరం వస్తానంటూ బైబై చెబుతూ భక్తుల నుండి వీడ్కోలు తీసుకొని సోమవారం రాత్రి గంగమ్మ ఒడిలోకి చేరుకున్నాడు. విఘ్నాలు తొలగించు వినాయక అంటూ పూజించిన భక్తులు వెళ్ళ మళ్లీ రావయ్య అంటూ బొజ్జ గణపయ్యకు భక్తిశ్రద్ధలతో వీడ్కోలు పలికారు. మండలంలోని ఆయా గ్రామాలలో భక్తులు డీజే చప్పుళ్లు, కోలాటాలు, ఆటపాటలతో, నృత్యాలతో వినాయక విగ్రహాలను పురవీధుల గుండా శోభయాత్ర నిర్వహించి చెరువులు, కుంటలలో నిమజ్జనం చేశారు.



2 లో..

- చిన్న పిల్లలపై దాడి చేసి గాయపరుస్తున్న కుక్కలు
- భయం భయంగా బీర్‌పూర్ మండల ప్రజలు
- పట్టించుకోని అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు
- వరుస సంఘటనలు జరుగుతున్న కుక్కల బెడదపై నిర్లక్ష్యం

## బాబోయ్ కుక్కలు

బీర్‌పూర్, ప్రభాతవార్త : జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలో కుక్కల బెడదతో అన్ని గ్రామాలలోని ప్రజలు అల్లాడుతున్నారు. వివరాల్లోకి వెళితే బీర్‌పూర్ మండల కేంద్రంలో కుక్కల బెడద ఎక్కువైపోయిందని మనుషుల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతుందని ఏ క్షణంలో ఎవరి మీద దాడి చేస్తాయో అనే భయంతో రోడ్లపై వస్తున్నామని బీర్‌పూర్ మండల ప్రజలు పేర్కొంటున్నారు. బీర్‌పూర్ మండలంలోని అన్ని గ్రామాలలో కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ వృద్ధులు చిన్నారులు మహిళలపై దాడులు చేస్తూ గాయపరుస్తున్నాయి.

## నిర్ణీత సమయానికి విగ్రహాలను తరలించాలి

- భక్తి శ్రద్ధలతో నిమజ్జనం ఘనంగా నిర్వహించుకోవాలి
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- మానేరు తీరంలో నిమజ్జన ఏర్పాట్లు పరిశీలన



16లో...

సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త : వినాయక మండపాల నిర్వహకులు నిర్ణీత సమయానికి విగ్రహాలు తరలించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్‌లు సూచించారు.

# తెలంగాణ విమోచన దినోత్సవాలు నిర్వహిస్తే నేనే పాల్గొంటా

మొదటి పేజి తరువాయి...

సోమవారం కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతూ.. నిజాంపై పోరాడి ప్రాణాలర్పించిన వారి త్యాగాలను అవమానిస్తున్నారని, అందుకే తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమానికి హాజరు కావడం లేదని, కాంగ్రెస్‌కు చేతనైతే తెలంగాణ విమోచన దినోత్సవం పేరుతో ఉత్సవాలు నిర్వహిస్తే తప్పకుండా నేనే హాజరువుతానని, వారికి చేతకాకుంటే కేంద్రం పరేడ్ గ్రౌండ్‌లో అధికారికంగా నిర్వహిస్తున్న తెలంగాణ విమోచన దినోత్సవానికి హాజరుకావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణకు విముక్తి కల్పించిన సర్దార్ వల్లభాయి పటేల్ ముమ్మాటికీ బీజేపీకి వీరేడు అని, ఆ పటేల్ వారసులమని చెప్పుకునేందుకు మేం గర్వడపతున్నామని, రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే హైదరాబాద్‌లో సర్దార్ వల్లభాయి పటేల్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. సచివాలయం వద్ద రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు కాంగ్రెస్ రాజకీయ డ్రామాలకు నిదర్శనమన్నారు. చేతనైతే 6 గ్యారంటీలపై ప్రజల్లో చర్చ పెట్టాలే తప్ప విగ్రహాల లొల్లి సిట్ట చేటు అన్నారు. కేజ్రీవాల్ సీఎం పదవికి రాజీనామా చేయడంపై, ఇక్కడ కేసీఆర్ కుటుంబం ఖాళీగానే ఉంది కదా, ఆయన కుటుంబంలో ఎవరికో ఒకరికి ఆ పదవి ఇస్తారమో, ఎందుకంటే ఇద్దరిదీ లిక్కర్ కేసే అని, వారి విధానాలు, బంధాలు, వ్యాపారాలు ఒకటేనని, అందుకే కేసీఆర్ కుటుంబంలో ఒకరికి



సీఎం పదవి ఇస్తారేమో అని విమర్శించారు. నరేంద్ర మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని కోరారు. విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రశాంత వాతావరణంలో ఎలాంటి గొడవ లేకుండా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని, గణేశ్ నిమజ్జన కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరై ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు.

# బాబోయ్ కుక్కలు

మొదటి పేజి తరువాయి...

మండలంలో ఇప్పటి వరకు కుక్కల దాడులతో పెంపుడు జంతువులు,చిన్నపిల్లలు గాయపడిన సంఘటనలో చాలా ఉన్నాయి.

**కుక్కల సమస్యను పట్టించుకునే వారే లేరా....** ఓట్లకోసమేనా మేమున్నది తగిన చర్యలు తీసుకోకపోతే స్థానిక సంస్థ ఎన్నికల్లో నాయకులందరికీ తగిన బుద్ధిచెప్తాం అంటున్న బీర్‌పూర్ మండల ప్రజలు.

**కుక్కల దాడులతో వరుసగా గాయపడుతున్న చిన్నారులు...** జూలై నెలలో మంగేళ గ్రామంలో గోండు గూడెంలో చిన్నారిపై కుక్కలు దాడి చేసి చెవులు తల భాగంలో తీవ్రంగా గాయలు చేసాయి. ఆ సంఘటన మరువకముందే ఆగస్టు నెలలో తుంగూర్ గ్రామంలో బైక్‌పై వెళ్తున్న యువకులు కుక్కలు వెంబడించడంతో బైక్‌పై నుండి పడి గాయాలపాలైనారు.అప్పటికి కుక్కల బెడద గురించి అన్ని గ్రామాల ప్రజలు మొరపెట్టుకున్న ఎవరు పట్టించుకోవడం లేదు.చివరకు ఆగస్టు 10 తేదిన కుక్కల గుంపు తుంగూర్ గ్రామంలో మేక పిల్లలపై దాడిచేసి మూడు మేక పిల్లలను చంపివేసిన సంఘటన జరిగింది.ఇంత జరిగినా కూడా కుక్కలను అదుపు చేసేందుకు ఎవరు చర్యలు చేపట్టలేదు.సెప్టెంబర్ 15 శనివారం రోజున కుక్కలు తుంగూర్ గ్రామంలో ఇద్దరు చిన్న పిల్లలపై దాడిచేసి తీవ్రగాయాలు చేశాయి.పోతు రమేష్ కుమారుడు రాణా 9 సంవత్సరాల వయస్సు,బొమ్మిడి శశిధర్ కూతురు ఆధ్యశ్రీ 4 నాలుగు సంవత్సరాల వయసున్న చిన్న పిల్లలు ఆడుకుంటున్న సమయంలో వీధి కుక్కలు దాడిచేసి మెడ చాతి చేతివేళ్ల భాగంలో తీవ్రగాయాలు చేశాయి.కుక్కలు దాడి చేస్తున్న సమయంలో అబ్బాయి వాళ్ల తల్లి గమనించడంతో పెద్ద ప్రమాదం తప్పింది.అప్పటికే కుక్కలు రానా మెడ కింద గాయాలు చేశారు.

**కుక్కల బెడదపై చర్యలేవి...** ఇంకేన్ని సంఘటనలు జరిగితే చర్యలు చేపడుతారు ప్రశ్నిస్తున్న ప్రజలు కుక్కలు దాడిచేయడం గురించి ఇప్పటికే చాలాసార్లు యువకులు ప్రజలు అధికారులకు,గ్రామ మాజీ ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్న గ్రామమాజీ ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్న పట్టించుకునే వారు లేరు.ప్రతి ఒక్కరూ కుక్కల బెడద సమస్యను మనకెందుకులే అనుకుంటూ కాలయాపన చేయడంతో ఇంతకుముందు పెంపుడు జంతువులపై దాడిచేసిన కుక్కలు ఇప్పుడు మనుషులపై దాడిచేసి గాయాలు చేస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు.గతంలో తుంగూర్ గ్రామంలో మేక పిల్లలపై దాడిచేసి చంపినప్పుడే యువత ప్రజలు అధికారులకు వినతిపత్రం ఇచ్చారు.అయినప్పటికీ ఇంత వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు.

**గ్రామ సమస్యలను పట్టించుకునే వారెవరు.....?**

మాజీ ప్రజా ప్రతినిధులకు గ్రామంలో నాయకులకు కుక్కల బెడద గురించి విన్నవించుకున్న తము అధికారంలో లేమని ఏం చేయలేమని చేతులెత్తేస్తున్నారు..అధికారం ఉన్న లేకున్నా గ్రామాలకు ప్రజలకు మంచి చేయాలనుకునే నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు యువకులు కుక్కల బెడద సమస్యపై దృష్టిసారించి తమను కాపాడాలని ప్రజలు వేడుకుంటున్నారు.ప్రజలను ఎన్నికల సమయంలో ఓటు బ్యాంకుగా చూడకుండా తమ సమస్యలను కూడా పరిష్కారం చూపేందుకు కృషి చేస్తే బాగుంటుందని కోరుతున్నారు.ఎలక్షన్స్ ఉన్నప్పుడు ఒట్ల కోసం వచ్చే నాయకులు ఇప్పుడు సమస్య ఉందంటే అధికారం లేదని చేతులెత్తేయడం చాలా విడ్డూరంగా ఉందని కుక్కల బెడద సమస్య ప్రతి ఒక్కరి సమస్య అని రాజకీయాలకు అతీతంగా నాయకులు మాజీ ప్రజాప్రతినిదులు ఏకమై సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.కుక్కల దాడులతో గాయపడుతున్న చిన్నారుల సంఘటన చూసి కూడా స్పందించకపోతే ఏదైనా అనుకోని సంఘటన ఎవరికైనా జరిగిన తర్వాత ఆలోచించిన ప్రయోజనం ఉండదని ఇప్పుడే ఈ సమస్యపై సరైన విధంగా పరిష్కారం చూపాలని మండల ప్రజలు వేడుకుంటున్నారు.











# గంగమ్మ ఒడిలోకి గణపయ్య

మొదటి పేజి తరువాయి...

మానకొండూర్ చెరువు వద్ద నిమజనం సజావుగా జరిగేందుకు మున్సిపల్, రెవెన్యూ, విద్యుత్‌శాఖ, పోలీస్‌ల ఆధ్వర్యంలో అధికారులు ఏర్పాట్లు చేశారు. మానకొండూర్ చెరువులో మండలంలోని వినాయక విగ్రహాలతో పాటు కరీంనగర్ పట్టణంనుండి భారీ సంఖ్యలో విగ్రహాలు శోభయాత్రగా తరలి వచ్చినిమజ్జనం చేశారు. గణనాథుడి శోభయాత్రకు దారి పోడవున మహిళలు మంగళహాతులతో స్వాగతం పలికారు. కోలాటాలు, డప్పుచప్పుళ్ళు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. గణపతి బప్పా మోరియా, జైగణేష్ మోరియారే, జైబోలో గణేష్‌మాహారాజ్‌కి జై అంటూ భక్తులు నిమజనోత్సవాన్ని ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. గణపతి నామస్మరణంతో మానకొండూర్ మార్మోమ్రోగింది. మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మానకొండూర్ చెరువు వద్ద సోమవారం సాయంత్రం నుండి చిన్న చిన్న విగ్రహాలతో, అర్ధరాత్రి నుండి పెద్ధ విగ్రహాలు నిమజ్జనం ప్రారంభమైంది. ముందుగా గణేష్ నిమజ్జనాన్ని మండల తహసీల్దార్ రాజేశ్వరి, సీఐ స్వామి, మండల అధ్యక్షుడు రవీంద్రచారి, మానకొండూర్ మార్కెట్ చైర్మన్ మర్రి ఓదెలుయాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్‌గౌడ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పూజ చేసి నిమజ్జనాన్ని ప్రారంభించారు. మానకొండూర్‌లో జరిగే గణేష నిమజ్జనం ఏర్పాట్లను కేంద్ర సహాయక మంత్రి బండి సంజయ్, కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్‌మహంతి పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చూసుకోవాలని సూచించారు. మానకొండూర్ చెరువుకట్టవద్ధ నిమజ్జనానికి మూడు భారీ క్రేన్లను, విద్యుత్ దీపాలు, పలు సౌకర్యాలను అధికారులు చేశారు. వీడ్కోలు ఘట్టాన్ని తిలకించేందుకు ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. చెరువుకట్ట ప్రాంతమంతా సందడి నెలకొంది. రూరల్ ఏసీపీ వెంకటరమణ పర్యవేక్షణలో మానకొండూర్ ఇంచార్జ్ సీఐ స్వామి ఆధ్వర్యంలో సిబ్బంది భారీ బందోబస్తు నిర్వహించారు. చెరువుకట్ట ప్రాంతంలో వాహనదారులకు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా తగు చర్యలు చేపట్టారు. పోలీసులు ముందస్తు వ్యూహంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గణేష్ శోభయాత్ర, నిమజ్జన కార్యక్రమం అర్ధరాత్రి వరకు కొనసాగుతుంది. ఈకార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, పలు పార్టీల నేతలు తదితరులు పాల్గొన్నారు.





# గంగమ్మ ఒడిలోకి గణనాధుడు

## -ఘనంగా గణేష్ నిమజ్జనం వేడుకలు

## -పాల్గొన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

*మహబూబాబాద్,సెప్టెంబర్16,ప్రభాతవార్త:* గత తొమ్మిదిరోజులుగా పూజలందుకున్న గణనాధుడు చివరి రోజు సోమవారం గంగమ్మ ఒడిలోకి చేరాడు. జిల్లాలో గణేష్ నిమజ్జన వేడుకలు ఘనంగా జరిగాయి. పురుషులు, మహిళలతో పాటు చిన్నారలు కోలాటాలు, డప్పుచప్పుళ్లు నడుమ గణపతి విగ్రహాలను





ఊరేగింపుగా పట్టణంలోని నిజాం చెరువు వద్దకు చేరుకున్నారు. ఫారెస్ట్ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన ఆహ్వాన కార్యక్రమంలో ఎమ్మెల్యే భూక్య మురళినాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, పాల్గొని విగ్రహాలకు పూలమాలలు వేసి ప్రభుత్వ లాంచనాలతో సాగనంపారు. స్థానిక నిజాం చెరువు పోలీసుల కట్టుదిట్టమైన భద్రత నడుమ మున్సిపల్ సిబ్బంది భారీ క్రెయిన్‌ల సహాయంతో విగ్రహాలను నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా నిమజ్జనం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ మాట్లాడుతూ మట్టితో తయారు చేసిన విగ్రహాలను మాత్రమే ఉపయోగించాలని తద్వారా రాష్ట్రంలో మహబూబాబాద్ నియోజకవర్గం, మున్సిపాలిటిని ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే ఏకైక లక్ష్యం అన్నారు. ప్రమాధకరమైన కాలుష్యాన్ని తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. కాలుష్యాన్ని నివారిస్తే రాబోయే తరాలకు ప్రశాంతమైన ప్రకృతిని అందజేయాలన్నారు. ప్లాస్టిక్‌ను నిషేదించకపోతే రాబోయే 40,50ఏళ్లలో ప్లాస్టిక్ మానవ జీవన మనుగడకు అతి ప్రమాధకరంగా మారనుందన్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జన వేడుకలను జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ మార్నేని వెంకన్న, ఆర్డివో అలివేలు, తహశీల్దారు భగవాన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవీందర్, డిఈ ఉపేందర్, పోలీస్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# గంగమ్మ చెంతకు చేరిన గణనాథుడు

**-నేత్రపర్వంగా కొనసాగిన శోభాయాత్ర**

**-కోలాట నృత్యాలతో భక్తుల కోలాహలం**

**-నిమజ్జన వేడుకల్లో పాల్గొన్న అధికార యంత్రాంగం**

కాళేశ్వరం, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని తొమ్మిది రోజులు విశేష పూజలందుకున్న గణనాథులు సోమవారం సాయంత్రం ఊరేగింపుగా బయలుదేరి భక్తుల కోలాహల మధ్య గంగమ్మ చెంతకు చేరుకున్నాడు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో గల త్రివేణి సంగమ గోదావరి నదిలో గణనాథులను నిమజ్జనం చేసేందుకు ఆయా ప్రాంతాల నుంచి వివిధ వాహనాల్లో ఊరేగింపుగా తీసుకొచ్చి గణేష్ ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో అధికార యంత్రాంగం సూచనలు, సలహాలతో నిమజ్జనోత్సవం చేశారు. నిమజ్జన సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి పోలీసు అధికారులు, సిబ్బందిచే బందోబస్తును ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనోత్సవ ఘట్టాన్ని ముగించుకొని నవరాత్రి ఉత్సవాలను పూర్తి చేశారు.



## జర్నలిస్టులకు మంచి రోజులు రాబోతున్నాయి

**-టియుడబ్ల్యుజే(ఐజేయు) జిల్లా అధ్యక్షులు క్యాతం సతీష్ కుమార్**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులకు మంచి రోజులు రాబోతున్నామని, యేళ్ల నాటి శని వదిలిందని, ప్రతి జర్నలిస్ట్ తన హక్కులను సాకారం చేసుకుబోయే తరుణం మీడియా అకాడమి ఛైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి ద్వారా ఆసన్నమయ్యే సమయం వచ్చేసిందన్నారు. సోమవారం హైదరాబాద్లలని దేశోద్ధారక భవన్లో జరిగిన టియుడబ్ల్యుజే(ఐజేయు) స్టేట్ ఎమర్జెన్సీ ఎక్స్టెండెడ్ ఎక్జిక్యూటివ్ కమిటీలో మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస రెడ్డికి జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొనే సమస్యలైన ఇళ్ల స్థలాలు, అక్రిడేషన్, హెల్త్ కార్డుల గూర్చి వివరించగా వారు సానుకూలంగా స్పందించి, అతీ త్వరలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హైదరాబాద్లో 'జర్నలిస్టు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం' ఏర్పాటు చేసి, తెలంగాణలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలకి ఆసభా వేదిక ద్వారానే శుభవార్తంత తెలియజేస్తానని తెలుపడం చాలా సంతోషకరమని టీయుడబ్ల్యుజే(ఐజేయు) జిల్లా అధ్యక్షులు క్యాతం సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి సామంతుల శ్యామ్‌లు తెలిపారు. అతి త్వరలో హైదరాబాద్లో జరగబోయే జర్నలిస్ట్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో జిల్లాలు, మండలాల నుండి పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొనాలని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సతీష్ కుమార్ కోరారు.

## ఆదిదేవుడు గణనాథునికి ఘనంగా నిమజ్జనోత్సవం

కాళేశ్వరం, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి దేవసనఆథనంలో ప్రతిష్టించిన గణనాథునికి 9రోజుల పాటు ప్రత్యేక పూజలు, వివిధ రకాల నైవేద్య సేవలు అందించారు. నవరాత్రుల్లో భాగంగా ఆలయ ప్రధాన గోపురం నుండి దేవస్థాన అధికారులు వినాయక ఊరేగింపు సేవ గ్రామస్థులతో కలిసి ప్రారంభం చేశారు.



అనంతరం భక్తులు ఉత్సాహంగా కోలాట నృత్యాలతో రంగులు పూసుకొని ఆనందాలతో త్రివేణి సంగమంలో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ఆలయ సూపరిండెంట్ బుర్రి శ్రీనివాస్, మాజీ ధర్మకర్తలు అడుప సమ్మయ్య, కామిడి రాంరెడ్డి, మాజీ సర్పంచ్ మెంగాని మాధవి-అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలను దర్శించుకున్న నారాయణ రెడ్డి

మహాముత్తారం, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త

మహాముత్తారం మండలంలోని బోర్లగూడెం, పెగడపల్లి, పెగడపల్లి తండా, మీనాజీపేట గ్రామాలలో గణపతి యూత్ సభ్యుల ఆహ్వానం మేరకు గణపతి మండపాలను బిజేపి రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి సందర్శించారు. ఈసందర్భంగా గణేష్ మండపాలను సందర్శించి ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని బిజేపి రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి కోరుకున్నట్లు ప్రకటించారు. వారివెంట మహాముత్తారం మండల బిజేపి అధ్యక్షులు పూర్ణచందర్, బిజేపి నాయకులు కల్వచర్ల రాజు, శ్రీకాంత్, సంపత్, రాజు, రాజయ్య, నాయకులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



## ఘనంగా విఘ్నేశ్వరుడి నిమజ్జనం

**-డిజేలు లేకుండా శోభాయాత్రలు**

**-ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎస్సై శ్రావణ్ కుమార్**

చిట్యాల, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త



చిట్యాల మండల వ్యాప్తంగా గణేష్ నిమజ్జన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన హనుమాన్ భజన మండలి, స్టార్ యూత్, వర్తక సంఘం, మున్నూరు కాపు సంఘం, పోష్ మమ్మీ గల్లీ బాయ్స్, నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యాలలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరిగాయి. ఆయా మండపాల వద్ద ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడు విగ్రహాలను సాయంత్రం ప్రత్యేక వాహనాలలో శోభాయాత్ర నిర్వహించారు. యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై విఘ్నేశ్వరుడికి వీడ్కోలు పలికారు. ఎస్ఐ శ్రావణ్ కుమార్ చివరి రోజు విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నవాబుపేట గ్రామశివారు చలివాగు, మామిడి కుంటలలో విఘ్నేశ్వరుడిని నిమజ్జనం చేశారు. ఎస్ఐ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో నిమజ్జనం ప్రదేశాలలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నిమజ్జనం ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఆయా మండపాల వద్ద ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడు లడ్డూలను వేలంపాట వేశారు. ఎక్కువ సంఖ్యలో భక్తులు హాజరై లడ్డూలను కైవసం చేసుకున్నారు.

## ముఖ్య అతిథి పోదెం వీరయ్యకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే, ఆర్డీఓ

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



నేడు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్లో నిర్వహించే తెలంగాణ ప్రజా పరిపాలన ఉత్సవాలకు ముఖ్య అతిథి, రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పోరేషన్ ఛైర్మన్ పోదెం వీరయ్యను సోమవారం సాయంత్రం గణపురం మండలం చెల్పూర్ కేటీపీపీ గోదావరి గెస్ట్ హౌజ్‌కు చేరుకున్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, భూపాలపల్లి ఆర్డీఓ మంగీలాలన బోకే అందించి, శాలువా కప్పి స్వాగతం పలికారు. అనంతరం నేడు మంగళవారం ఉదయం 10గంటలకు కలెక్టరేట్లో నిర్వహించబోయే తెలంగాణ ప్రజా పరిపాలన ఉత్సవాల ఏర్పాట్లపై పోదెం వీరయ్య వివరాలు అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు.

## బిఆర్ఎస్ నాయకుల పరామర్శ

మల్హర్‌రావు, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త



మండలంలోని అడ్వాలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన ఇప్ప రాజయ్య కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు సోమవారం పరామర్శించి, ఆర్థికసాయం అందజేశారు. మృతుని కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా యువజన నాయకులు అజ్మీర బాలాజీ నాయక్, పెద్దతూండ్ల గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ ఇనుగంటి విజయ-నాగేశ్వర రావు, బండారు సమ్మయ్య, అడువాలపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు అజ్మీర శంకర్ నాయక్, యూత్ అధ్యక్షులు అడ్వాల రాజు, సీనీయర్ నాయకులు నల్లాల బుచ్చిరెడ్డి, మాజీ వార్డు సభ్యులు నారాయణ, బండారు రవి, అజ్మీరా పంతులు నాయక్, అజ్మీర రాజునాయక్, యూత్ ఉపాధ్యక్షులు కొత్తపెల్లి రణదేవ్, ఇప్ప మల్లయ్య, ఇప్ప సత్తయ్య, ఇప్ప కృష్ణాకర్, ఇప్ప రాజమౌళి, పుట్ట రవి, ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

## లక్కీడ్రాలో గణపతి 51కేజీల లడ్డు

కాటారం, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త



స్వయం కృషి స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో గణనాథుని వద్ద లడ్డు కోసం లక్కీ డ్రా తీశారు. కార్యక్రమానికి కాటారం ఎస్సై మ్యాక అభినవ్ పాల్గొని లక్కీ డ్రా ద్వారా విజేతను ప్రకటించారు. విజేతగా జనగామ కిరణ్ కుమార్ లడ్డును కైవసం చేసుకోగా తాను అందుబాటులో లేకపోవడంతో అతని మిత్రుడు గందు రాజబాబుకు 51కేజీల లడ్డును అందజేశారు. కార్యక్రమంలో స్వయం కృషి స్వచ్ఛంధ సేవా సంస్థ సభ్యులు, గణపతి భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# పలు వినాయక మండపాల వద్ద పూజలు, అన్నదానాలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త







పట్టణంలోని పలు వినాయక మండపాల ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. స్థానిక ఆర్యవైశ్య సంఘం ఆధ్వర ్యంలో వాసవీ మాత ఆలయంలో ప్రత్యేక పూజలు, శ్రీవేణుగోపాల్‌స్వామి దేవాలయంలో సంస్కృతీ సేవా సమితి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన శ్రీవిద్యాశకిత సహిత హరితప్రాణ గణనాథుడి మండల ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుడకలతో ఏర్పాటు చేసిన ఘననాథుని వద్ద మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్, కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్‌లు దర్శించుకొగా ఆలయ పక్షాన ఘనంగా సన్మానించారు. స్థానిక శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద కౌండిన్య గౌడ యువజన సంఘం, స్థానిక శ్రీశివ మార్కండేయ కోటి నవదుర్గా ఆలయం వద్ద పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయా మండపాల నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుని నిమజ్జనం

కోరుట్ల రూరల్,ప్రభాతవార్త:



మండలంలోని చిన్నమెట్‌పల్లి,మోహన్‌రావుపేట,యూసుఫ్‌నగర్,అయా గ్రామాలల్లో గణనాథుని నిమజ్జన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. గణనాథుని శోభయాత్రలో పాల్గొని భక్తిశ్రద్ధలతో గణపతి బొప్ప మోరియా అంటూ పురవీధుల గుండా వినాయకులను తరలివెళ్తుండగా దారి పొడువునా హారుతులు ఇచ్చారు.అనంతరం చెరువు వద్దకు చేరుకోని నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో అదర్శ,యూత్,అంబేద్కర్ యూత్, ఫ్రెండ్స్ యూత్, నాయకులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వివాహిత మృతి

పెగడపల్లి– ప్రభాతవార్త :



మండలంలోని ల్యాగలమర్రి గ్రామానికి చెందిన ఉప్పులేటి గంగమ్మ (47) గల వ్యక్తి చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందిందని ఎస్ఐ రవికిరణ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఆనారోగ్య సమస్యలతో భాదపడుతున్న గంగమ్మ బాధలను భరించలేక జీవితంపై విరక్తి చెంది ఈ నెల 10 న రాత్రి సమయంలో క్రిమిసంహారక మందు త్రాగి అత్మహత్య ప్రయత్నం చేసిందని గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆక్కడి నుండ మెరుగైన చికిత్స కోసం హైదరబాద్ ఆసుపత్రి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందిందని ఎస్ఐ తెలిపిరు. మృతురాలి భర్త ఉప్పులేటి దేవయ్య ఫిర్యాదు మేరకు కేసూ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## గంజాయి విక్రయదారుని అరెస్టు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం జగదాంబ తండా వద్ద గంజాయి విక్రయించడానికి వచ్చిన వ్యక్తిని సోమవారం అరెస్టు చేసినట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు. పెద్దమ్మ స్టేజీ నందు అనుమానంగా తిరుగుతుండి పోలీస్ వాహనాన్ని చూసి పారిపోవడానికి ప్రయత్నించే తరుణంలో పట్టుకుని విచారించగా గంజాయి అమ్మడానికి వచ్చినట్లు తెలిపినట్లు వివరించారు. చెట్ల పొదల్లో నుండి బ్లాక్ కవర్ పాలిథిన్‌ను వెలికితీయగా అందులో గంజాయి పట్టుబడినట్లు ఎస్సై వెల్లడించారు. 45 గ్రాముల బరువు గల గంజాయిని స్వాదీనపర్చుకుని నిందుతుడు గాజుల వెంకటేష్‌పై కేసు నమోదు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

## పాలజ్ కర్ర గణపతిని దర్శించుకున్న కోరుట్ల ఆర్యవైశ్యులు

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త



మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లాలో గల పాలజ్ కర్ర గణపతిని కోరుట్ల పట్టణానికి చెందిన ఆర్యవైశ్యులు, గణేశ సంఘ సభ్యులు దర్శించుకున్నారు. మాటేగావ్ గ్రామంలో గల కొరడీ గణపతి, ఔదాపూర్ గ్రామంలోని మోక్ష కర్ర గణపతి, కదిలే పాప హరేశ్వర దేవాలయలను సైతం దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు అల్లాడి మహేష్, మోటూరి ప్రవీణ్‌కుమార్, ముక్క రాంప్రసాద్, నూనె నవీన్, కొత్త సురేష్, మోటూరి రమేష్, పడిగల పవన్, శ్రీపతి పరమేష్, బచ్చు గంగారాం, కొత్త వాసు, నీలి నవీన్, చౌడారపు హరిశ్రీనిల్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామ దేవాలయం గణపతి నిమజ్జనం

కరీంనగర్,ప్రభాత వార్త:



గణపతినవరాత్రి ఉత్సవాలను కరీంనగర్ పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీ 17 వ డివిజన్‌లో నూతనంగా నిర్మించిన శ్రీరామదేవాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన గణనాథుడు తొమ్మిది రోజులు పూజలు అందుకున్నారు సోమవారం గణపతి నిమజ్జనం సందర్భంగా ఆలయ అర్చకులు నరసింహ చారీ ఆద్వర్యంలో భక్తి శ్రద్దలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం దేవాలయం నుండి శోభ యాత్ర ప్రారంభమై కాలనీకి రాగ మహిళలు పెద్ద ఎత్తున గణపయ్యకు మంగళహారతులు యిచ్చి,కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేకంగా స్వాగతం పలికారు.చిన్నారులు,పెద్దలు కేరింతలు కొడుతు డ్యాన్‌లు చేశారు,మహిళలు కోలాటం ఆడారు.శోభయాత్ర కొత్తపల్లి వరకు నిర్వహించి చెరువులో గణనాథున్ని నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో అద్యక్షులు మాదవరావు,అంజనేయులు,కిషన్‌ప్రసాద్,నరోత్తంరెడ్డి,శ్రీకాంత్ గౌడ్,శరత్‌రావు,విజయసింహరావు,భూపతిరావు, సతీష్ కాలనీ వాసులు అధికలో సంఖ్యలో పాల్గొన్నారు.




## తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవ కరపత్రం ఆవిష్కరణ

మేడిపల్లి, ప్రభాతవార్త



మండలంలోని కొండాపూర్ భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల కరపత్రాలను గ్రామ శాఖ జెండా గద్దె వద్ద ఆవిష్కరించారు. రైతులకు వెట్టి చాకిరి నుండి విముక్తి చేసిన పార్టీయని, రజాకార్ల, జమీందార్ల, భూస్వాముల దుర్మార్గపు విధానాలకు సాయుధ పోరాటే మార్గమని భావించి 17సెప్టెంబర్ 1947న పిలుపునిచ్చి ఎర్ర జెండా నాయకత్వాన పోరాటాలు చేసింది సీపీఐ నాయకులని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎద్దండి భూమయ్య, రాంపెల్లి రవి, మునుగూరి హన్మంతు, పిట్టల నారాయణ, బొల్లె రాజేశం, అశోక్, గంగరాజం, అనీల్, రాజం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసాయిరామ ఆలయంలో బహిరంగ వేలం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీసాయిరామ ఆలయంలో సోమవారం ఒక సంవత్సరానికి గానూ కొబ్బరికాయలు పూజా సామాన్, పూలు, పూలదండలు అమ్ముకొనూ, కొబ్బరి ముక్కలు ప్రోగు చేసుకునే హక్కులకు గానూ బహిరంగ వేలం పాట దేవాదాయ, ధర్మాదాయ పర్యవేక్షకులు ఎం.రాజమొగిలి ఆధ్వరయంలో నిర్వహించారు. ఈ వేలం పాటలో కొబ్బరికాయలు అమ్ముకొను హక్కుకు గానూ కోటగిరి సురేష్ రూ. 8,90,000వేలకు, పూలు, పూలదండలు అమ్ముకొను హక్కుకు గానూ కోటగిరి సురేష్ రూ. 3,05,000, కొబ్బరి కాయలు ప్రోగు చేసుకొను హక్కుకు గానూ కోటగిరి సురేష్ రూ. 90,000వేలకు దక్కించుకున్నారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం బహిరంగ వేలం ద్వారా రూ.2,10,000వేల హెచ్చు రూపాయలు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి కాంతారెడ్డి తెలిపారు.

## కలెక్టరేల్‌లో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

హన్మకొండ జిల్లా బ్యూరో–ప్రభాతవార్త:

హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే తెలంగాణ ప్రజాపాలన దినోత్సవానికి గౌరవ రాష్ట్ర పర్యావరణ,అటవీ,దేవాదాయ శాఖమంత్రి కొండా సురేఖ ముఖ్యఅతిథిగా మంగళవారం హాజరవుతున్నారు. మంగళవారం ఉదయం 9 గంటల 48 నిమిషాలకు అదాలత్ కూడలిలోని అమవీరుల స్థూపం వద్ద అమరవీరులకు పూలతో అంజలి ఘటించి నివాళ్లు అర్పించనున్నారు. అనంతరం 10 గంటలకు హన్మకొండ జిల్లా కలెక్టరేట్‌కు చేరుకొని జాతీయ జెండాను రాష్ట్ర మంత్రి కొండా సురేఖ ఎగురవేస్తారు. ఉదయం 10.5 గంటలకు మంత్రివర్యులు ప్రసంగించనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్‌ఝా, పలువురు, ప్రజాప్రతినిధులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఒగ్గు కళాకారుల నృత్య బృందం...డ్యాన్సులతో వినాయక నిమజ్జనం

భీమారం,ప్రభాతవార్త :



భీమారం మండల కేంద్రం బిసి కాలనీలోని లయన్స్ యూత్ సభ్యులు

ప్రతి సంవత్సరం ఏదో రకంగా కొత్తగా ఆలోచిస్తూ పదిమందిని ఆలోచింపజేసేలా చేస్తుంటారు.అలాగే ఈ సంవత్సరం కూడా ఎంతో అత్యంత భక్తిశ్రద్దలతో వినాయక నవరాత్రులు నిర్వహించుకొని,పూజలు చేసుకొని శబ్దకాలుష్యం లేకుండా,డిజెమోతలు బ్యాండ్ బాజాలు లేకుండా ఒగ్గు కళాకారుల నృత్య బృందం డ్యాన్సులతో పోతరాజు వేషాలతో నిమజ్జనం చేశారు.ప్రతి సంవత్సరం ఏదో ఒకరకంగా ఆకట్టుకునే లయన్స్ యూత్ ఈ ఏడాది ఈ రకంగా ఏర్పాటు చేశారు.ఒగ్గు కళాకారుల నృత్య బృందం డ్యాన్సులు,పోతరాజుల వేషధారణ,వారి ప్రదర్శనలు ప్రజలను ఆకట్టుకున్నాయి.ప్రతి ఒక్కరు కూడా ఇలా సమాజానికి ఏదో విధంగా మేలు చేసేలా మట్టి వినాయక విగ్రహాలను పెట్టుకొని పూజిస్తే పర్యావరణానికి మేలుచేసిన వారిమి అవుతామని లయన్స్ యూత్ సభ్యులు అన్నారు.ఒగ్గు కళాకారుల పోతరాజుల ఆట పాటలతో గ్రామ ప్రజలను ఆకట్టుకున్నారు.ఆలాగే యూత్ సభ్యులను గ్రామ నాయకులు,ప్రజలు అభినందించారు.

## గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

**సిఐ రాం నర్సింహారెడ్డి**

ధర్మపురి,ప్రభాతవార్త :

గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని భక్త మండలి సభ్యులు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని స్థానిక సిఐ రాం నర్సింహారెడ్డి సూచించారు.ధర్మపురిలో మంగళవారం గణపతి నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా స్థానిక సిఐ సోమవారం గోదావరి తీర ప్రాంతాన్ని సందర్శించి గణేషుడి విగ్రహాలను నిమజ్జనం చేసే ప్రాంతాన్ని పరిశీలించారు.శోభాయాత్రలో అశ్లీల పాటలు పెట్టకూడదని,మద్యం ఎట్టి పరిస్థితుల్లో సేవించకూడదని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని ఎస్సైలతో పాటుసిబ్బందిని ఆదేశించారు.ఈ సందర్భంగా సిఐ వెంట



ఎస్సైలు మహేష్,శ్రీధర్‌రెడ్డి,ఉమాసాగర్,సిబ్బంది ఉన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

భీమారం,ప్రభాతవార్త :

ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు భీమారం మండల అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్‌రెడ్డి నాయకత్వంలో భీమారం మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన కొత్తపల్లి భాస్కర్‌కు,ఇరవై ఐదు వేల,పిడుగు రాజిరెడ్డి బక్కన్నకి అరవై వేల సిఎం సహాయనిధి చెక్కును అందించిన గ్రామ కాంగ్రెస్ నాయకులు.ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆర్థిక సాయం అందించడానికి కృషి చేసినటువంటి ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌లకు అలాగే స్థానిక నాయకులకు లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొత్తపల్లి అజయ్‌కుమార్,మాజీ ఉపసర్పంచ్ ఎండి మగ్బుల్,గడ్డం జీవన్,ఎండి



చాంద్‌పాషా,కటిపెల్లి శేఖర్‌రెడ్డి,రాజిరెడ్డి,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సీ కాలనీ మాల సంఘం యువ భీమ్ సేన ఆధ్వర్యంలో వినాయక అన్న ప్రసాదం వితరణ

భీమారం,ప్రభాతవార్త :



భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామం ఎస్సీ కాలనీలోని మాల సంఘం యువ భీం సేన ఆధ్వర్యంలో వినాయక నవరాత్రుల్లో భాగంగా సోమవారం రోజున మహా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.ఇట్టి అన్నప్రసాదానికి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.అనంతరం అన్న ప్రసాద కార్యక్రమానికి సంహరించిన బొమ్మ నరేష్,ఆరె శివశంకర్(రెడ్డి),అలాగే విగ్రహ దాత భూపెల్లి గంగ నర్సయ్య,రాజమణిలను యువ భీం సేన సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు.

## పద్మనాయక గణేశుని లడ్డు రూ.1,77,300లకు వేలం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కేంద్రంలోని వెలమ సంక్షేమ మండలి(పద్మనాయక కళ్యాణ మండపం) జగిత్యాల గణపతి లడ్డు వేలం రూ.1,77,300 లకు అన్నమనేని సంతోషరావు అజితా దంపతులు అంబారిపేట్ మండల ఎండపల్లి వారు దక్కించుకున్నారు.

## సీఆర్‌పీఎఫ్ చెక్కుల పంపిణి

**శాయంపేట, సెప్టెంబర్ 16,ప్రభాతవార్త**

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 13మంది లబ్జిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం సమావేశ మందిరంలో పంపిణి చేశారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ ఆపదలో సీఎం సహాయనిధి ద్వారా పేద ప్రజల జీవితంలో వెలుగులు నింపుతుందని అన్నారు.

**జగిత్యాల వార్త**

## నృసింహాలయాన్ని దర్శించుకున్న సినీనటుడు రమేష్

ధర్మపురి,ప్రభాతవార్త :



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని సిని హాస్య నటుడు రమేష్ అలియాస్ తాగుబోతు రమేష్ సోమవారం తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు.ఈ సందర్భంగా అర్చకులు ఆలయంలో పూజలు నిర్వహించి ఆశీర్వచనం చేశారు.దేవస్థానం సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ స్వామివారి శేషవస్త్రంతో పాటు ప్రసాదాన్ని అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నృసింహాలయాన్ని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు.

## ఘనంగా గణనాథుల నిమజ్జనం

గొల్లపల్లి,ప్రభాతవార్త :



9 రోజులుగా నిర్వహిస్తున్న గణపతి నవరాత్రోత్సవాలు సోమవారం నిమజ్జనంతో ఘనంగా ముగిశాయి.మండల వ్యాప్తంగా నవరాత్రులు గణనాథునికి భక్తిశ్రద్దలతో పూజలు పలు మండపాల వద్ద నిర్వహకులు గణపతి చేతిలో ఉన్న లడ్డుని వేలం వేశారు.వాహనాలను ప్రత్యేకంగా అలంకరించారు.బ్యాండు మేళాలు మద్య యువకులు,యువతులు,మహిళలు డ్యాన్సులు చేస్తూ నిమజ్జనం చేశారు.గొల్లపల్లి పోలీసుల ఆద్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిమజ్జనం జరిగేలా చర్యలు తీసుకున్నారు.నిమజ్జనంలో పలు సంఘాల కార్యవర్గ సభ్యులు,యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## త్రిశూల్ యూత్ ఆధ్వర్యంలో వినాయక అన్న ప్రసాదం వితరణ

భీమారం,ప్రభాతవార్త :



భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామంలో ప్రతి ఏడాది త్రిశూల్ యూత్ ఆధ్వర్యంలో నవ రాత్రులను ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తుంటారు. అలాగే ఈ సంవత్సరం కూడా త్రిశూల్ యూత్ ఆధ్వర్యంలో ఎంతో భక్తి శ్రద్దలతో నిర్వహిస్తుంటారు.వినాయక నవరాత్రుల్లో భాగంగా సోమవారం రోజున మహా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహిం చారు.అనంతరం విగ్రహ దాత ఉమ్మడి బద్రి అలాగే మండపం డెకరేషన్ ఐటమ్స్ ఉచితంగా అందజేసిన వారి ఇరు కుటుంబ సభ్యులకు ప్రత్యేక పూజలు నిర్వహించి వినాయకుని లడ్డు ప్రసాదాలను అందజేశారు .అనంతరం అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు,గ్రామస్తులు,యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మెట్‌పల్లిలో వెల్లివిరిసిన మత సామరస్యం

**- వినాయక నిమజ్జనోత్సవంలో మంచి నీరు పంపిణీ చేసిన ముస్లీం యూత్ సభ్యులు**

**- అభినందనలు అందుకుంటున్న ముస్లీం యూత్ సభ్యులు.**

మెట్‌పల్లి అర్బన్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త :



మెట్‌పల్లి తొమ్మిది రోజుల పాటు విశేష పూజలు అందుకున్న గణనాథుడు శనివారం గంగమ్మ ఒడిలోకి వెళ్లిపోయాడు. అయితే మెట్‌పల్లి పట్టణంలో సోమవారం జరిగిన వినాయక నిమజ్జనోత్సవంలో పట్టణానికి చెందిన కొంతమంది ముస్లిం మైనారిటీ యూత్ సభ్యులు మత సామరస్యాన్ని చాటుకున్నారు. వినాయక నిమజ్జనోత్సవం సందర్భంగా గణనాథుల విగ్రహాలను ఊరేగించగా శోభయాత్రలో పాల్గొన్న భక్తులకు కొంతమంది ముస్లిం మైనారిటీ యూత్ సభ్యులు ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసుకొని మంచినీటిని పంపిణీ చేసి ఆకట్టుకున్నారు. మెట్‌పల్లి పట్టణానికి చెందిన ముస్లింపుర యూత్, మార్వెల్ యూత్ సభ్యులు భక్తులకు ఉచితంగా మంచి నీటిని పంపిణీ చేశారు. గత ఇరవై రెండు సంవత్సరాలుగా కొంతమంది ముస్లిం సోదరులు గణేష్ నిమజ్జనం సందర్భంగా హిందూ సోదరులకు చల్లటి మంచినీళ్లను ఉచితంగా సోదర భావంతో పంపిణీ చేసి గంగా జమున తహసిబ్ హిందూ ముస్లిం భాయ్ భాయ్ అనే పదాలతో మరోసారి కులాలు, మతాలు వేరైనా తామంతా భారతీయులమని నిరూపించారు. పట్టణంలో మత సామరస్యాన్ని మరింత ప్రతిబింబించే విధంగా కార్యక్రమాలు చేపట్టిన యూత్ సభ్యులను కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, మున్సిపల్ చైర్ పర్సన్ రణవేణి సుజాత సత్యనారాయణ, టి. మోహన్, ఎస్సై చిరంజీవితో పాటు పలువురు పట్టణ ప్రముఖులు అభినందించారు. ఈ సందర్భంగా పలువురు యూత్ సభ్యులు మాట్లాడుతూ భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం అనే నినాదానికి నిదర్శనం ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా మనదేశంలో అన్ని వర్గాల ప్రజలు హాయిగా జీవనం సాగిస్తున్నారని కులాలు, మతాలకు అతీతంగా వ్యవహరిస్తున్నారన్నారు. అయితే మత సామరస్యాన్ని మరింతగా పెంపొందించేందుకు మా యూత్ ఆధ్వర్యంలో కృషి చేస్తామన్నారు. పట్టణంలో హిందూ ముస్లిం భాయి భాయి అన్న నినాదం మరింత వర్ధిల్లే విధంగా పని చేస్తామని ఎన్ని కులాలు, మతాలు ఉన్నప్పటికీ మనుషులంతా ఒక్కటే అన్న నిజాన్ని ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకోవాలన్నారు. కులాలు మతాలకు అతీతంగా సేవ చేయడం ఎంతో అదృష్టంగా భావించాలని, ఈ సేవ కార్యక్రమాలను యధావిధిగా కొనసాగించేందుకు మరింత పని చేస్తామని తెలిపారు. యూత్ సభ్యులు చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతో ఆదర్శంగా నిలుస్తున్నాయి. వాటిని అలాగే కొనసాగించి స్ఫూర్తిని నింపాలి. ఈ కార్యక్రమంలో ముస్లింపుర యూత్, మార్వెల్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి వార్త



ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

## భక్తి శ్రద్ధలతో వినాయక నిమజ్జనం

మెట్‌పల్లి అర్బన్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త :



వినాయక నిమజ్జనోత్సవంలో పట్టణానికి చెందిన వినాయక నిమజ్జనోత్సవం సందర్భంగా గణనాథుల విగ్రహాలను ఊరేగించగా శోభాయాత్రలో పాల్గొన్న భక్తులకు కొంతమంది ముస్లిం మైనారిటీ యూత్ సభ్యులు ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసుకొని మంచి నీటిని పంపిణీ చేసి ఆకట్టుకున్నా పట్టణంలో మత సామరస్యాన్ని ప్రతిబింబించే విధంగా కార్యక్రమాలు చేపట్టిన యూత్ సభ్యులను కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, మున్సిపల్ చైర్ పర్సన్ రణవేని సుజాత, సత్యనారాయణ, టి.మోహన్, ఎస్సై చిరంజీవితో పాటు పలువురు పట్టణ ప్రముఖులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ముస్లింపుర యూత్, మార్వెల్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనం ప్రశాంతం

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



మండలంలోని ఆయా గ్రామాలలో గణపయ్య నవరాత్రులు ముగించుకొని సోమవారం గణపయ్యను భాజా భజేంద్రులతో ట్రాక్టర్లలో మహిళలు కోలాటం నృత్యాలతో ఊరేగింపుగా వెళ్లి ఆయా గ్రామాలలో చెరువులు హుస్సేన్మియా మానేరులలో నిమజ్జనం చేశారు. అవాంఛీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై వెంకటేష్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఘనంగా వినాయకుని నిమజ్జనం

పెగడపల్లి- ప్రభాతవార్త :



మండల పరిధిలోని అన్ని గ్రామాలలో సోమవారం వినాయకుని నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం ప్రత్యేక పూజలు చేసి వినాయకులను దప్పు వాయిద్యాలతో గ్రామాలలో శోభ యాత్ర నిర్వహించి చెరువులలో, కాలువలలో నిమజ్జనం చేశారు. నర్సింహునిపేట గ్రామంలో వినాయకుని లడ్డు వేలం వేయగా మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సంది రాజమణి మల్లారెడ్డి దంపతులు రూ.6800 లకు లడ్డును దక్కించుకున్నారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి దంపతులను నిర్వహకులు సన్మానించారు.

## ఘనంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుని జన్మదిన వేడుకలు

ఎలిగేడు,ప్రభాతవార్త :



యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు శివపల్లి గ్రామానికి చెందిన యువ నాయకుడు దుగ్యాల సంతోష్‌రావు జన్మదిన వేడుకల్ని సోమవారం ఎలిగేడు మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సీట్లను పంపిణీ చేశారు. సంతోష్‌రావు ఆయురారోగ్యాలతో ఉండి మరెన్నో రాజకీయ పదవులు పొందాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బూర్ల సత్యం, వెంకటేష్‌గౌడ్,పొట్యాల రమేష్,రంగు శ్రీనివాస్‌గౌడ్, గణేష్, కొమరయ్య, ఆదిత్య, రియాజ్,వెంకటేశ్వరరావులతో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెడ్డి జన సంక్షేమ సంఘం గణేష్ లడ్డూ రూ.51,116 వేలం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కేంద్రంలోని రెడ్డి జన సంక్షేమ సంఘం,గణేష్ ఉత్సవం కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణేష్ మంటపంలో సోమవారం లడ్డువేలం వేయగా 51,116 రూపాయలకు జిల్లాల నారాయణరెడ్డి పద్మ దంపతులు దక్కించు కున్నారు.వీరిని రెడ్డి గణేష్ తరపున పలువురు అభినం దనలు తెలిపారు.

## ఘనంగా గణేష్ నిమజ్జన వేడుకలు

జూలపల్లి,ప్రభాతవార్త :



జూలపల్లి మండలం తేలుకుంట గ్రామంలో సోమవారం రోజున బాల గణేష్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తులు ఆటపాటలతో డాన్సులు చేశారు. మహిళలందరూ కోలాలతో సందడి చేశారు.

## నేడు విశ్వకర్మ యజ్ఞం

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామంలోని రేగుల గడ్డ వద్ద విశ్వకర్మ యజ్ఞం నిర్వహిస్తున్నట్లు సంఘం గ్రామశాఖ అధ్యక్షుడు గర్రెపల్లి సురేందర్ తెలిపారు. కులాలకతీతంగా నిర్వహించే ఈ కార్యక్రమానికి దంపతులకు 1016 పూజా సామాన్లు అందజేస్తామన్నారు. యాజ్ఞనికి వచ్చే దంపతులు మాణిక్యాలు వెంట తెచ్చుకోవాలని సూచించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు దంపతులు అధిక సంఖ్యలో పాల్గొన్ని అని అన్నారు.

# వినాయక నిమజ్జనం ఏర్పాట్లును పరిశీలించిన చైర్‌పర్సన్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త ః



వినాయక నిమజ్జనంకు మానేరు నది ఒడ్డున ఏర్పాట్లును మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ సోమవారం పరిశీలించారు. మానేరు నదిలో నీటి మట్టం సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేసుకుంటూ నీటి సామర్థ్యాన్ని తగినట్టుగా వినాయక నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా వినాయక నిమర్జనం కోసం మున్సిపల్ పరంగా చేపట్టవలసిన చర్యలలో ఎలాంటి లోపాలు లేకుండా అధికారలు నిరంతర పర్యవేక్షణ చేస్తూ తగిన జాగ్రతలు తీసుకుంటూ వినాయక నిమజ్జనం పండుగను విజయవంతంగా నిర్వహించేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని మున్సిపల్ అధికారులు సిబ్బందికి తెలియాజేశారు. వినాయక మండప నిర్వాహకులు సకాలంలో మండపాల నుండి వినాయక విగ్రహాలను తీసుకువచ్చి వినాయక నిమజ్జనం కార్యక్రమాన్ని సంతోషంగా నిర్వహించుకోవాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ మీర్జా ఫసహాత్ అలీబేగ్, డిఈ ప్రసాద్, ఏఈ నరసింహస్వామి, ఉమర్ పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో, ప్రజా సమస్యలకు తావు లేదు

**- కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజక వర్గ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి**

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలంలోని కెసిఆర్ కాలనీలో కావాల్సిన సౌకర్యాలు కల్పించాలని అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఆ కాలనీని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేకే మహేందర్ రెడ్డిలు సోమవారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో మాట్లాడి, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. స్మశాన వాటిక కోసం స్థలాన్ని గుర్తించాలని, నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తహాశీల్దార్ జయంత్‌ను ఆదేశించారు. అనంతరం కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ సర్కార్ డబుల్ బెడ్ రూం ఇండ్లను కట్టించి, వారికి అవసరమైన మౌళిక సదుపాయాలను కల్పించడంలో విఫలమైందని అన్నారు. ప్రజలకు అండగా ఉండి వారి అవసరాలను తీర్చాల్సిన మున్సిపల్ అధికారులు గత ప్రభుత్వంలో కెసిఆర్ నగర్ ప్రజలపై నిర్లక్ష్య ధోరణి అవలంబించారని మండిపడ్డారు. హెల్త్ సెంటర్, వాటర్ ఫెసిలిటీస్, లైట్స్, డ్రైనేజీ వంటి వాటిని ఏర్పాటు చేయడం వంటివి ఆయా సంస్థల బాధ్యతని గుర్తు చేశారు. కానీ రాజకీయ కక్షతో కెసిఆర్ నగర్ ప్రజలను కొందరు బిఆర్ఎస్ నాయకులు వాటిని ప్రజలకు దక్కకుండా గాలికి వదిలేశారని ఫైర్ అయ్యారు. ఇది సీజనల్ వ్యాధులు ప్రబలే సమయం, ఇలాంటి సమయంలో రాజకీయ కక్ష్యలను పక్కకు పెట్టి వారికి అండగా నిలవాలని సూచించారు. పార్టీలు ఏవైనా ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలో ఉందని, కెసిఆర్ నగర్ ప్రజలకు అండగా ఉండి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. డబుల్ బెడ్ రూం ఇళ్లల్లో ఎవరికి కేటాయించిన ఇళ్లల్లో వారే ఉండి వారికి రావాల్సిన హక్కులు పొందాలని, కిరాయిలకు ఇవ్వద్దని సూచించారు. కెసిఆర్ నగర్‌లో నెలకొన్న సమస్యలను మూడు రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ జయంత్, మండల కాంగ్రెష పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్ జెటోనీ, కాంగ్రెస్ నాయకులు నాగుల సత్యనారాయణ, వైద్య శివ ప్రసాద్, చొప్పదండి ప్రకాష్, సూరదేవరాజు, పొన్నం లక్ష్మణ్, బైరినేని రాము, గుగ్గిళ్ల శ్రీకాంత్, పెద్దూరు తిరుపతి, పొన్నాల పరశురాములు, మునిగల రాజు, చుక్క శేఖర్, భరత్, చెన్నమనేని ప్రశాంత్ తదితరులున్నారు.

# సిపిఎం పోరాటంతో స్పందించిన జిల్లా అధికార యంత్రాంగం

**- ప్రత్యేక అధికారిని నియమించి మౌళి**

**సదుపాయాల నిర్వహణ చేపడుతామని కలెక్టర్ హామీ**

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలం మండేపల్లి కెసిఆర్ నగర్ డబుల్ బెడ్ రూం ఇండ్ల సముదాయంలో నెలకొన్న సమస్యలపై సిపిఎం పోరాటంతో జిల్లా అధికార యంత్రాంగం స్పందించింది. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కెసిఆర్ కాలనీలో సోమవారం సమావేశాన్ని ఏర్పాటు చేసి, అక్కడ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీవాసులతోపాటు సిపిఎం పార్టీ నాయకులు కాలనీలో నెలకొన్న మౌళిక సదుపాయాల సమస్యలు, ఉపాధి, ఇతర సమస్యలపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, ప్రజల సమస్యలను పరష్కరించాలని కోరారు. అదేవిధంగా కాలనీ వాసులందరికీ ఉపాధి లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ తంగళ్ళపల్లి మండలం కార్యదర్శి కోడం రమణ వినతి అందజేసి కోరారు. సమస్యలపై స్పందించి కాలనీలో సమావేశం ఏర్పాటు చేసి పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన కలెక్టర్‌కు కాలనీవాసుల తరుపున, సిపిఎం పార్టీ తరుపున కోడం రమణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇచ్చిన హామీ ప్రకారం వారం రోజుల్లోపు ప్రత్యేక అధికారిని నియమించి నిర్వహణ బాధ్యతలను అప్పగించాలని, అదేవిధంగా ఉపాధి కల్పన గురించి కూడా చర్యలు తీసుకుంటారని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస పార్టీ సిరిసిల్ల నియోజక వర్గ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి, తహాశీల్దార్, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు, సిపిఎం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కెసిఆర్ నగర్ ప్రజలున్నారు.

# శోభాయమానంగా గణేష్ నిమజ్జనం

రుద్రంగి, ప్రభాతవార్త.

గణేష్ నవరాత్రుత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు అందుకున్న గణనాథునికి భక్తులు భక్తి శ్రద్ధలతో వీడ్కోలు పలికారు. మండలంలో సోమవారం బొజ్జ గణపయ్యను పూలు, విద్యుత్ దీపాలతో అందంగా అలకరించి, వాహనాల్లో డప్పు చప్పుళ్లు, కోలాటాల మధ్య గ్రామంలోని పుర వీధుల గుండా ఊరేగించి, అనంతరం సమీపంలోని ఎల్లయ్య కుంట, అచ్చయకుంట చెరువులలో నిమజ్జనం చేశారు. వివిధ వినాయక మండపాల వద్ద లడ్డూ,ప్రసాదాలకు వేలం పాట నిర్వహించగా, భక్తులు పోటీ పడి లడ్డూ, ప్రసాదాలను దక్కించుకున్నారు. గణేష్








# నేడు ప్రజా పాలన దినోత్సవం

**- జాతీయ జెండాను ఆవిష్కరించనున్న ఆది శ్రీనివాస్**

సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త ః



సెప్టెంబర్ 17ను పురస్కరించుకుని మంగళవారం ప్రజా పాలన దినోత్సవాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమ నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. మంగళవారం ఉదయం 9.59 గంటలకు ఆది శ్రీనివాస్‌కు జిల్లా కలెక్టర్, ఎస్పీలు స్వాగతం పలుకనున్నారు. 10 గంటలకు జాతీయ జెండాను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆవిష్కరించనున్నారు. 10.01 గంటలకు జాతీయ గీతాలాపన, 10.02 గంటలకు తెలంగాణ గీతం, 10.10 ఆది శ్రీనివాస్ ప్రసంగం, 10.16 గంటలకు పలు పథకాల లబ్దిదారులకు పత్రాల పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమానికి అధికారులు అన్ని సిద్ధం చేస్తున్నారు.

# గణేష్ మండపాలలో అన్నదాన కార్యక్రమాలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త ః



పట్టణంలోని గణేష్ మండపాలలో అన్నదాన కార్యక్రమాలు మండపాల అన్నదాన కార్యాక్రమాలు నిర్వహించారు. సోమవారం శ్రీ కృష్ణ లీలా మండపాం, రజక సంఘం వినాయక మండపం, శ్రీ వినాయక యువ మిత్ర మండలి, సుతారి సంఘం. శ్రీరాం భగీచా వినాయక మండపం వీరంజనేయ సేవ సంఘం, వివిధ మండపాలలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ జిందం కళ మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో ప్రతి రోజు పూజలు నిర్వహించినట్లు నిమజ్జనం రోజు భక్తి శ్రద్దలతో నిమజ్జనం జరుపుకోవాలని అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

# మినీ పంక్షన్ హాల్‌కు భూమి పూజ

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం ఆవరణలో విలేజ్ మినీ పంక్షన్ హాల్ కోసం ఎస్‌డిఎఫ్ నిధులు 20లక్షల రూపాయలు మంజూరు కాగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ మినీ పంక్షన్‌హాల్‌ను నాణ్యతతో తొందరగా నిర్మించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకట రమణా రెడ్డి, మాజీ జడ్పిటిసి కోడి అంతయ్య, మాజీ సర్పంచ్ అంకారపు రవీందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, పడగల రాజు, మచ్చ శ్రీనివాస్, పెద్దూరు తిరుపతి, రాపల్లి ఆనందం, సత్యనారాయణ రెడ్డి, మోర లక్ష్మిరాజం, గజబింకర్ సంతోష్, రంగు అంజయ్య, సుద్దాల శ్రీనివాస్, మచ్చ ఆంజనేయులు, కోడం రమేష్, సామల గణేష్, చుక్క శేఖర్, నవీన్ రెడ్డి తదితరులున్నారు.



# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై.. ప్రశ్నిస్తే నన్ను హత్య చేయిస్తారా..?

- ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో లాండ్ ఆర్డర్ పనిచేయడంలేదని, ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఒక శాసనసభ్యునిగా తాను ప్రశ్నిస్తే.. నన్ను హత్య చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దాడులు చేయిస్తున్నాడని హుజురాబాద్ బిఆర్ఎస్ పార్టీ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శెరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీతో పాటు కొంత మంది గుండాలను తన ఇంటి మీదకు పంపించి.. హత్య చేయడానికి కుట్ర పన్నారని విలేకరుల సమావేశంలో కౌశిక్‌రెడ్డి తీవ్రంగా దుయ్యబట్టారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకపోవడంతో ప్రజల తరుపున ఒక ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా తాను గట్టిగా ప్రశ్నించినందుకు జవాబుదారు తనంగా ఉండవల్సిన ముఖ్యమంత్రి అసహనానికి గురై తనపై హత్యకు కుట్రపన్నారని కౌశిక్‌రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోని కొంత మంది మంత్రులు సైతం వారి మాటలకు పొంతన లేకుండా మాట్లాడుతున్నారని, ఇద్దరు ఎమ్మెల్యేలు కొట్టుకుంటున్నారంటూ ఆరోపించగా, అదే సమయంలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఇద్దరు శాసనసభ్యులు కొట్టుకుని, హైద్రాబాద్ పరువు తీస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాత్రం కౌశిక్‌రెడ్డి ఇంటికి వెళ్లమని, నేనే చెప్పానని అన్నారని, దీని వల్ల తెలంగాణ రాష్ట్రంలో రేపు ఏమి జరగబోతుందో.. అర్దం కావడం లేదని ఆయన అన్న విషయాలను కౌశిక్‌రెడ్డి గుర్తు చేసారు. తెలంగాణలో శాంతి భద్రతలు క్షీణించాయని, లాండ్ అర్డర్ సరిగ్గా పనిచేయడం లేదన్న అనుమానం తలెత్తుతుందని కౌశిక్‌రెడ్డి అన్నారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా తనపై హత్యకు కుట్ర పన్నినప్పుడు రాష్ట్ర పోలీస్ వ్యవస్థ ఏం చేస్తుందో తెలియడంలేదని,



కౌశిక్‌రెడ్డి తీవ్రంగా దుయ్యబట్టారు. ఈ విషయంపై కేసిఆర్, కేటిఆర్‌తో చర్చించి, రాష్ట్ర గవర్నర్‌ను కలిసి, ఫిర్యాదు చేస్తామని కౌశిక్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై 307 సెక్షన్ కింద కేసు నమోదు చేయాలని రాష్ట్ర డిజిపిని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి డిమాండ్ చేసారు. ఎమ్మెల్యే గాంధీ తనపై దాడి చేయించడానికి వచ్చినప్పుడు అదనపు డిసిపి, ఎసిపి, సిఐలు గాంధీకి ఎస్కార్ట్‌గా వచ్చారని, అయినప్పటికి సైబరాబాద్ సిపి సివి ఆనంద్ ఎందుకు స్పందించడం లేదని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి సూటిగా ప్రశ్నించారు. కౌశిక్‌రెడ్డిపై రేపు రానున్న రోజుల్లో ఎద్దైన దాడి జరుగుతే.. దానికి పూర్తి బాధ్యత రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి బాధ్యత వహించాలని విలేకరుల సమావేశంలో రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తనపై కొంత మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు కావల్సుకొని, వాళ్ల అసమర్దతను కప్పిపుచ్చుకోవడానికి తనపై ఆరోపణలు చేయడం వాళ్ల దిగజారిన తనానికి నిదర్శనమని కౌశిక్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అసమర్ద పాలనపై ప్రజల పక్షాన పోరాడుతునే ఉంటానని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి తేల్చిచెప్పారు.

# కరాటే విద్యార్థులకు పతకాలు



**కోరుట్ల, ప్రభాతవార్త :** ఆల్ ఇండియా ఓపెన్ కరాటే చాంఫియన్ షిప్ -2024పోటీల్లో కోరుట్ల ఒకినావా స్కూల్ ఆఫ్ కరాటే స్పోర్ట్స్ అసోసియేషన్ పతకాలతో సాధించారు. చాంఫియన్ కరాటే డో అకాడమీ కరీంనగర్, తెలంగాణ ఆధ్వర్యంలో, ఆల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ -2024సెప్టెంబర్ 15న ఆదివారం కరీంనగర్‌లోని అంబేడ్కర్ ఇండోర్ స్టేడియంలో జరిగింది. ఈ పోటీల్లో కటా, కుమ్మితే విభాగంలో హోరాహోరీ పోటీలు జరుగగా కోరుట్ల విద్యార్థులు దీక్షిత్, శంకర్‌లు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి బంగారు పతకాలు సాధించారు. ఈ పతకాలు టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ ప్రసన్నకుమార్, టీవీ యాక్టర్ సెల్వమని చేతుల మీదుగా అందుకున్నారు. ఈ పతకాలు సాధించిన విద్యార్థులు, తల్లిదండ్రులు, కోచ్ అల్లె రమేష్‌లు అభినందించారు.

# గణేష్ నిమజ్జనోత్సవానికి భద్రతా ఏర్పాట్లు పూర్తి





**జిల్లావ్యాప్తంగా 580 మంది పోలీస్ అధికారులు,సిబ్బందిచే పటిష్ట బందోబస్తు**

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా వ్యాప్తంగా 580 పోలీస్ సిబ్బందితో గణేష్ నిమజ్జనానికి భద్రత ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని బిఎల్ఎన్ గార్డెన్స్‌లో సోమవారం పోలీస్ అధికారులకు,సిబ్బందికి గణేష్ నిమజ్జనానికి సంబంధించిన భద్రతపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు చర్యలు గురించి బ్రీఫింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ అశోక్‌కుమార్ మాట్లాడుతూ నిమజ్జనం ఉత్సవం సందర్భంగా ప్రజలు ఎక్కువగా రావడం జరుగుతుందని వారితో మర్యాదగా ప్రవర్తిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విధులు నిర్వహించాలని సూచించారు. నిమజ్జనోత్సవానికి భద్రతపరమైన ఏర్పాట్లు పూర్తి చేశామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లావ్యాప్తంగా 580 మంది పోలీస్ అధికారులు సిబ్బందిచే పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని ప్రశాంత నిమజ్జనానికి ప్రజలు సహకరించాలని కోరారు.పోలీస్ అధికారులు, సిబ్బంది బందోబస్తు కేటాయించిన ప్రాంతంపై పూర్తి అవగాహన చేయవలసినటువంటి డ్యూటీ గురించి పూర్తిగా తెలిసి ఉండాలని అన్నారు. డ్యూటీ ప్రదేశం నుంచి ఎవరు ఎట్టి పరిస్థితుల్లో వదిలి వెళ్లకూడదు అని డ్యూటీ పరంగా లేదా ఏదైనా సందేహం ఉంటే సంబంధిత అధికారులను అడిగి తెలుసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీలు రఘుచందర్, రవీంద్రకుమార్, రంగారెడ్డి, ఇన్స్పెక్టర్లు ఆరిఫ్‌ఆలీఖాన్, వేణుగోపాల్, రామ్‌నర్సింహారెడ్డి, రవి,కృష్ణారెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్ వేణు,ఎస్సైలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని కలిసిన పిఆర్టీయుటిఎస్ నూతన కార్యవర్గం



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** నూతనంగా ఎన్నికైన పిఆర్టీయుటిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినిపల్లి ఆనంద్‌రావు,యాళ్ల అమర్నాథ్‌రెడ్డి,శాసనమండలి సభ్యులు తాటిపర్తి జీవన్‌రెడ్డి,మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష,కార్యదర్శులను అభినందించారు.

# మున్నూరుకాపు కళ్యాణ మండపం సభ్యత్వ కార్డు

### ఆవిష్కరించిన కేంద్రహోం సహాయ మంత్రి బండి సంజయ్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** కరీంనగర్‌లోని శ్రీమహాశక్తి ఆలయ ఆవరణలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మంగళవారం జగిత్యాల మున్నూరుకాపు కళ్యాణ మండపం సభ్యత్వ కార్డును ఆవిష్కరించారు.తదుపరి కమిటీ సభ్యులతో కలిసి సభ్యులకు కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల మున్నూరుకాపు కళ్యాణ మండపం అధ్యక్షులు బండారి రాజ్ కుమార్,ప్రధాన కార్యదర్శి తోట మల్లికార్జున్,ఉపాధ్యాక్షులు దీటి అంజయ్యపటేల్,సిరిపురం రాజేశం,పబ్లిక్ ప్రాసిక్యూటర్ జంగిలి మల్లికార్జున్,జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు వంగల రమేష్,ఎడిపెల్లి అశోక్,మారటి సత్తయ్య,ములాసపు రాజన్న,నులుగొండ సురేష్,ఎర్రం చందన్,పుప్పాల రాజేష్,ముస్కె శ్రీనివాస్,కస్తూరి లక్ష్మారెడ్డి,శ్రీరాం మొండయ్య,మరాటి శ్రీనివాస్,ఆరె రాజన్న,మాసం రమేష్,చిట్యాల భూమారెడ్డి,తిరుపురం సాయికృష్ణ,నవ్వ గోపి,నులుగొండ రాజిరెడ్డి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ అవుట్ పోస్ట్‌ను ప్రారంభించిన సిపి





**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:** రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోదావరి బ్రిడ్జీ వద్ద ఇటీవల నిర్మించిన పోలీస్ అవుట్ పోస్ట్ కంట్రోల్ రూంను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్, పెద్దపల్లి డిసిపి చేతన పోలీసు అధికారులతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ గోదావరి బ్రిడ్జీ వద్ద ఏర్పాటు చేసిన అవుట్ పోస్ట్ ద్వారా ఎప్పటికప్పుడు పోలీసు పర్యవేక్షణ కోసం ప్రత్యేక పోలీసు సిబ్బందితోపాటు ఇరువైపులా సిసి కెమరాలు కూడా ఏర్పాటు చేశామని అన్నారు. గోదావరి వద్ద ఎలాంటి ప్రమాదాలు జరిగిన క్షణాల్లో కాపాడేందుకు అన్ని రకాల పరికరాలతో పోలీసు యంత్రాంగం సిద్ధంగా ఉంటారని పేర్కొన్నారు. సిపి వెంట అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్, ట్రాఫిక్ ఎసిపి నర్సింహులు, ఎఆర్ ఎసిపి సురేంద్ర, గోదావరిఖని వన్‌టౌన్ సిఐ ఇంద్ర సేనా రెడ్డి, టూటౌన్ సిఐ ప్రసాద్ రావు, ఆర్ఐలు దామోదర్, వామనమూర్తి తదితరులున్నారు.

# బండి సంజయ్‌ని కలిసిన ఎస్జీటి రాష్ట్రశాఖ బాధ్యులు

**కరీంనగర్,ప్రభాతవార్త:** సెకండరీ గ్రేడ్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర శాఖ బాధ్యులు సోమవారం కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలపై వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్జిటి రాష్ట్ర అధ్యక్షుడు కరివేద మహిపాల్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికెల వెంకటేశం ఎస్జీటీలకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించడానికి తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌కు విజ్ఞప్తి చేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సమస్య పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్జీటీ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కరివేద మహిపాల్ రెడ్డి, అరికెల వెంకటేశం, వ్యవస్థాపక అధ్యక్షులు మధుసూదనరావు, రాష్ట్ర ఆర్గనైజింగ్



సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీరాం శ్రీనివాస్, ప్రవీణ్, శ్రీధర్ రెడ్డి, శాంతి కిరణ్, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.




# అచీవర్స్‌లో ఘనంగా గణేష్ నిమజ్జనం

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** అచీవర్స్ యాక్టివ్ హై స్కూల్‌లో గణేశ్ నిమజ్జన ఉత్సవం ఎంతో భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా నిర్వహించారు. ఇందులో ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి వినాయకునికి ప్రత్యేకంగా ప్రార్థనలు చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు కలిసి సిద్ధం చేసిన వివిధ రకాల ప్రసాదాలు స్వామివారికి సమర్పించారు. పూజ అనంతరం, సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా సాగాయి. డాండియా, కోలాటం నృత్యాలతో ఉపాధ్యాయులు, విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ప్రత్యేక ర్యాలీ కూడా నిర్వహించబడింది, అందరూ కలిసి ఈ కార్యక్రమాన్ని మరింత విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చెర్మాల వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రిన్సిపాల్ సీహెచ్.పల్లవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆర్విన్‌ట్రీ వినాయక నిమజ్జన ఉత్సవాలు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ఆర్విన్‌ట్రీ పాఠశాలలో వినాయక నిమజ్జన ఉత్సవాలు ఎంతో వైభవంగా జరిగాయి. పాఠశాలలో మట్టి గణపతిని ప్రతిష్టించి, భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. విద్యార్థులు ఎంతో ఆధ్యాత్మికతతో భజనలు, కీర్తనలు చేసి ఉత్సవానికి మరింత వైభవాన్ని చేకూర్చారు. వినాయక చవితి రోజు నుండి ప్రారంభమైన ఈ ఉత్సవాలు, నిమజ్జనం వరకు తొమ్మిది రోజులు అత్యంత వైభవోపేతంగా సాగియి. నిమజ్జనం సమయంలో అందరూ కలిసి భగవంతుడిని స్మరించుకున్నారు. పాఠశాల ఆవరణలోనే కొలను ఏర్పాటు చేసి, మట్టి గణపతిని అందులోనే నిమజ్జనం చేశారు. ఈ ఉత్సవాల నిర్వహణలో పాఠశాల చైర్మన్




బి.రమణారావు, డైరెక్టర్ బి.విజయలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ జాయిస్, కోఆర్డినేటర్స్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర బృందం, విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో, భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

# భగవతిలో పర్యావరణ గణపతి నిమజ్జనం

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** గణపతి నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని కరీంనగర్ భగవతి పాఠశాలలో నెలకోల్పిన మట్టి గణపతి నిమజ్జనోత్సవం పర్యావరణ హితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాలల చైర్మన్ రమణరావు, డైరెక్టర్ విజయలక్ష్మి పాల్గొన్నారు. నిమజ్జనానికి ముందు విద్యార్థులు రెండు గ్రూపులుగా చేరి గణపతి భజనలు చేశారు. పాఠశాల ఆవరణలో కృత్రిమంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక నీటి తొట్టిలో మట్టి వినాయకులను నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పాటలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# ముస్లింలకు మిలాద్-ఉన్-నబీ శుభాకాంక్షలు

**- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** శాంతి, కరుణ, సోదరభావాన్ని చాటి చెప్పే మహమ్మద్ ప్రవక్త బోధనలు యావత్ మానవాళికి దిక్సూచి లాంటివని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. సోమవారం మహమ్మద్ ప్రవక్త జన్మదినమైన మిలాద్-ఉన్-నబీ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లింలందరికీ వెలిచాల రాజేందర్ రావు శుభాకాంక్షలు తెలిపారు.



# యువజన కాంగ్రెస్ ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా చూడాలి

**- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గ ఎన్నికలు పారదర్శకంగా సజావుగా జరిగేలా ఏఐసీసీ ఆదేశాలను కాంగ్రెస్ నాయకులు పాటించాలని వెలిచాల రాజేందర్ రావు సోమవారం సూచించారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఎవరు ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొనవద్దని ఏఐసీసీ సూచించిందని, ఈ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని పేర్కొన్నారు.

# కలెక్టరేట్‌లో గణపతి పూజ



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** గణేష్ నిమజ్జనం సందర్భంగా కలెక్టరేట్‌లో ప్రతిష్ఠించిన వినాయకునికి సోమవారం పూజలు నిర్వహించారు. అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్ పూజల్లో పాల్గొన్నారు. విఘ్నేశ్వరునికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు. అనంతరం గణనాథున్ని నిమజ్జనానికి తరలించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిఘా నీడలో గణేష్ నిమజ్జనోత్సవం

**జిల్లాలో ప్రశాంతంగా జరుగుతున్న గణేష్ నిమజ్జనం**

**నిమజ్జన సరళిని పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జిల్లా పరిధిలోని అన్ని ప్రాంతాల్లో జరిగే గణపతి ఉత్సవాలు ప్రశాంతంగా జరుగుతున్నాయన్నారు.పోలీస్ వివిధ శాఖల అధికారులంతా సమన్వయంతో పనిచేస్తున్నారన్నారు.వినాయక నిమజ్జనం కోసం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని నిమజ్జన ప్రాంతాల్లో బారీక్రేన్‌లను ఏర్పాటు చేశామన్నారు.వినాయక నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా సజావుగా సాగేందుకు జిల్లా పరిధిలో 24న7 పనిచేస్తూ భద్రతపరంగా పూర్తిస్థాయిలో ముందస్తు ప్రణాళిక ప్రకారం ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చర్యలు తీసుకున్నామన్నారు.విజిబుల్ పోలీసింగ్‌తో పాటు సిసిటివిలపై దృష్టి సారించామని ప్రజలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా అధికారులంతా సమన్వయంతో పనిచేస్తున్నారన్నారు.ఎస్పీ వెంట డిఎస్పీలు ఉమామహేశ్వరరావు, రఘుచందర్, రవీంద్రకుమార్, రంగారెడ్డి, ఇన్స్పెక్టర్‌లు, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో గణనాథునికి ప్రత్యేక పూజలు

మానకొండూర్, ప్రభాతవార్త : గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మానకొండూర్ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు కార్యాలయంలో తొమ్మిదిరోజులపాటు ప్రత్యేక పూజలుచేసి గణనాథుని శోభయాత్ర వైభవంగా నిర్వహించి సోమవారం నిమజ్జనం చేశారు. మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకొని వినాయకచవితి రోజుల మట్టి విగ్రహాన్ని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించిన విషయం తెలిసిందే. పూజ అనంతరం క్యాంపు కార్యాలయం నుంచి అల్గునూరు, సదాశివపల్లి మీదుగా మానకొండూర్ చెరువు వరకు శోభయాత్ర సాగింది. అనంతరం గణపతి మహారాజ్‌కి జై అంటూ నినాదాల మధ్య గణపతి విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. ఈ శోభయాత్రలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఇంచార్జి గోపు మల్లారెడ్డి, ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు మంచాల మహేందర్, పలకల శ్రీనివాస్‌రెడ్డి, అజయ్, కార్యాలయ సిబ్బంది కిషన్‌రెడ్డి, వాసాల తిరుపతి, పాశం లావణ్య, సంతోషి, దివ్య, రాజేశ్వరి, లక్ష్మి, లక్ష్మణ్, శివ, శ్రీనివాస్, పార్టీ నాయకులు కనకం కుమార్, ఆశిక్‌పాషా, రెడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.



# అల్ఫోర్స్ డిగ్రీ కాలేజీలో వినాయక నిమజ్జనం సెలబ్రేషన్

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ అల్ఫోర్ మహిళా డిగ్రీ కాలేజీ ఆధ్వర్యంలో సోమవారం వినాయక నిమజ్జనం వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు చైర్మన్ రవీందర్ రెడ్డి తెలిపారు. నవరాత్రులు ఘనంగా వినాయకుడికి పూజలు నిర్వహించామన్నారు. వినాయక నిమజ్జనం వేడుకల్లో కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# జై జై గణపయ్యా... బై బై గణపయ్యా..

### - వెళ్లిరావయ్యా... మళ్లి రావయ్యా..
### అంబరానంటిన నిమజ్జనం సంబరాలు..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ ),ప్రభాతవార్త:






యావత్తు భారతదేశంలో పల్లెలు మొదలుకుని పట్టణాల వరకు గణేష్ నవరాత్రులను జరపని ఊరు ఉండదు అంటే అతిశయోక్తి కాదు.. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, హుజురాబాద్, కమలాపూర్, ఇల్లందకుంట, వీణవంక మండలాల పరిధిలో గతంలో కంటే ఈ యేడు గ్రామాగ్రామాన పట్టణాలలో సైతం గణేషుని విగ్రహాలు ఏర్పాటు చేసి నవరాత్రులు అత్యంత భక్తిశ్రద్ధలతో వినాయకుడిని పిల్ల పాపాలతో పవిత్రంగా పూజించారు. తొమ్మిది రాత్రుళ్ల గడిపి, 10వ రోజులో అడుగుపెట్టడంతో పట్టణాలలో, గ్రామాలలో కులమతాలకు అతీతంగా పెద్దలు, చిన్నలు భక్తిశ్రద్ధలతో గణనాథుని పూజలు నిర్వహించారు. పులిహోర, పాయాసాలు, ఇతరత్ర ప్రసాదాలు తయారుచేసి మంటపాల నిర్వహాణకు ఆర్థికంగా సహాకరించిన వారి ఇండ్లకు వెళ్లి దేవుని ప్రసాదాలు అందించారు. జమ్మికుంట పట్టణంలోని గణేష్‌నగర్‌లో నవరాత్రి ఉత్సవాలలో చివరి రోజు జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు వేలం పాటలో లడ్డును దక్కించుకున్నారు. హుజురాబాద్‌లో మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్, వైస్ చైర్మన్ కొలిపాక నిర్మలలు వినాయక నిమజ్జనోత్సవం సందర్భంగా హుజురాబాద్-జమ్మికుంట ఫోర్‌వే లైన్‌లో రెండు కిలోల మీటర్ల పాటు ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలను ప్రారంబించారు. సాయంత్రం 4గంటల నుండి ఇటు పట్టణాలలో, అటు గ్రామాలలో సర్వంగా సుందరంగా అలంకరించిన ట్రాక్టర్లు, టాటా ఏసీలు, ఐ షేర్ బండ్లపై సుందరంగా అలంకరించిన గణనాథులను ఘనంగా వీధి వీధి తిరుగుతూ గడప గడపకు వినాయకులు నిరాజనాలు అందుకున్నారు. హుజురాబాద్, జమ్మికుంట మండలాలలో అట్టహాసంగా బాజా బజంత్రిలు, చిన్నారులు వినాయకుని వేషదారుణ నృత్యాలతో ప్రజలను ఏంతగానో ఆకట్టుకున్నాయి. జమ్మికుంట గాంధీచౌక్, హుజురాబాద్ అంబేద్కర్ చౌక్, కమలాపూర్ బస్టాండ్, ఇల్లందకుంట రాములోరి ఆలయం, వీణవంక ఆర్టీసీ బస్టాండ్‌లలో భారతీయ జనతా పార్టీ, ఏబివిపి, వాటి అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో వినాయక విగ్రహాలకు స్వాగతాలు పలికారు. ఎక్కడ ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఐదు మండలాల పరిధిలో హుజురాబాద్ ఏసిపి జీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణ సిఐ వరంగంటి రవి, రూరల్ సిఐ కిషోర్, హుజురాబాద్ పట్టణ సిఐ తిరుమల్ గౌడ్, రూరల్ సిఐ పులి వెంకట ల ఆధ్వర్యంలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి భారీ బందోబస్తు నిర్వహించారు. జమ్మికుంటలో నాయిని చెరువులో నిమజ్జనానికి స్థానిక మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో నిమజ్జనాలు చేసారు. హుజురాబాద్‌లో స్థానిక కేసి కెనాల్‌లో నిమజ్జనానికి మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేసారు. మిగతా మండలాలలో, గ్రామాలలో స్థానిక చెరువులలో, కుంటలలో వినాయక నిమజ్జనాలను భక్తిశ్రద్ధలతో జై జై గణపయ్యా... బై బై గణపయ్యా.. అంటూ నిమజ్జనాలు జరిపారు. వెళ్లి రావయ్యా.. మళ్లి రావయ్య అంటూ నిరజనాలు పలికారు. జమ్మికుంట నిమజ్జన కార్యక్రమంలో తహసిల్దార్ రమేష్‌బాబు, మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్, సింగిల్‌విండో అధ్యక్షులు పొనగంటి సంపత్, హుజురాబాద్‌లో మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య, మేనేజర్ భూపాల్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపాలిటీ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా గణేష్ నిమజ్జనం..

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

తిమ్మాపూర్ మండలంలో గణేష్ నిమజ్జనం శోభ యాత్ర ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిద గ్రామాల్లో గణనాథులు తొమ్మిది రోజులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.సోమవారం గణనాథున్ని భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించి శోభ యాత్ర నిర్వహించి వీధుల గుండా ఊరేగించారు.మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకగా, చిన్నారులు,పెద్దలు నృత్యాలు చేశారు.మహిళలు కోలాటలం ఆడారు.సంఘం పల్లి గ్రామంలో నిర్వహించిన లడ్డూ ను వేలం పాటలో దుర్శెటీ లక్ష్మణ్ మంజుల దంపతులు సోంతం చేసుకున్నారు.లడ్డూను వేలం పాటలో సోంతం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం మానేరు డ్యాంలో గణపతులను నిమజ్జనం చేశారు.



## నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన తహసీల్దార్

పాలకుర్తి, సెప్టెంబరు 16 ప్రభాతవార్త :



పాలకుర్తి మండలకేంద్రంలో గణపతి నిమజ్జనోత్సవాల సందర్భంగా కొనమ్మ కుంటవద్ద అధికారులతో కలిసి తహసీల్దార్ శ్రీనివాస్ సోమవారం పర్యవేక్షించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో రాములు, ఎస్ఐ సాయిప్రసన్నకుమార్, ఏఈ రణధీర్, ఆర్ఐ రాకేష్, కార్యదర్శి వెంకటేశ్వరచారి, డాక్టర్ స్పూర్తిస్పందన, లిల్లీ, ఇందిరాణి, సల్మాన్, ఆశా స్రవంతి, సరిత, కృష్ణ, ఫైర్ అధికారులు పాల్గొన్నారు.

## హుజూరాబాద్ వార్త



## రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కౌశిక్‌రెడ్డ దిష్టిబోమ్మ దగ్ధం..

కమలాపూర్, ప్రభాతవార్త:




కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అవమానకర వ్యాఖ్యలను ఖండిస్తూ, హుజురాబాద్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దిష్టిబోమ్మకు లాంఛనంగా శవయాత్ర నిర్వహించారు. కౌశిక్‌రెడ్డి నాలుక వదులకోవడం వల్ల ఎమ్మెల్యే పదవి పరువు తగ్గిపోయిందని కాం గ్రెస్ సీనియర్ నేత మారపెల్లి మహేష్ కుమార్ మండిపడ్డారు. కౌశిక్‌రెడ్డి తన ప్రకటనలను ఉప సంహరించుకోవాలని, లేనిపక్షంలో నియోజకవర్గంలోకి రాకుండా అడ్డుకోవడంతో పాటు తీవ్ర పరిణామాలు ఎదుర్కొవల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. హుజురాబాద్ ప్రజలు కౌశిక్‌రెడ్డిని ఎన్నుకున్నందుకు చింతిస్తున్నారని మహేష్‌కుమార్ అసంతృప్తి వ్యక్తం చేసారు. గత ఎమ్మెల్యేలు నియోజకవర్గానికి గౌరవ ప్రదంగా సేవలందించారని, శాశ్వత వారసత్వాన్ని మిగిల్చారని ఆయన గుర్తు చేసారు. కౌశిక్‌రెడ్డి తీరును నిరసిస్తూ పలువురు కాం గ్రెస్ నాయకులు మండెడు నాగరాజు, పూసల్ గణేష్, తాళ్ల శ్రీహరి, వెల్లూరి రమేష్, మిల్కు రాజు, కాంగ్రెస్ నాయకులు, పలువురు నిరసనలతో పాల్గొన్నారు.

## పక్షోత్సవాల సభను జయప్రదం చేయాలి

పాలకుర్తి, సెప్టెంబరు 16 ప్రభాతవార్త :



పాలకుర్తి మండల కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట పక్షోత్సవాల బహిరంగ సభ ఈనెల 17న జనగామ జిల్లాకేంద్రంలో జరుగు తుందని, ఈ బహిరంగ సభకు రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు మేధావులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య, జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న పిలుపునిచ్చారు. సీపీఎం ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో వారాంతపు సంతలో సోమవారం కరపత్రాలు పంచి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, కె.భిక్షపతి, ఎం.సోమయ్య, ఎం.శ్రీకాంత్, లింగయ్య, బీమ్లా తదితరులు పాల్గొన్నారు.

# చౌక బారు ఆరోపణలు చేస్తే ప్రతిఘటించక తప్పదు



గోదావరిఖని, ప్రభాతవార్త.

ఐక్య పోరాటాలకు తూట్లు పొడిచే మీరు, ఐక్య పోరాటాలను విచ్ఛిన్నం చేసే మీరు, ఐక్య పోరాటాలంటేనే ఆమడదూరంలో ఉండే మీరు జాయింట్ యాక్షన్ కమిటీల గురించి మాట్లాడటమా, చౌకబారు ఆరోపణలు చేస్తే కార్మిక వర్గం నుంచి ప్రతిఘటించక తప్పదని తెలంగాణ కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 18 రోజుల సమ్మెను నీరు గార్చి, కార్మిక వర్గ ప్రతిఘటనలను ఎదుర్కొన్నది ఎవరో కార్మిక వర్గానికి బాగా తెలుసునని, అమలు చేయించాల్సిన మీరు పోరా టాలు చేయడం విడ్డూరమని, గత 25 సంవత్సరాలుగా అధికార ట్రేడ్ యూనియన్ మీది కాదా బాధ్యతలు నిర్వహించిన ఈ రోజు కార్మికులు కార్మికులు లేకుండా చేశారని, ఒక కాంట్రాక్టు ప్రైవేటీకరణ రద్దు చేయాలంటూ మళ్లీ కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై పోరాటం కార్మికులే కార్మికుల పక్షనా పోరాటం చేసేది ఎవరు, అందుబాటులో ఉండేది ఎవరో కాంట్రాక్టు కార్మికులకు తెలుసునని, వారే త్వరలో తగిన బుద్ధి చెబుతారని అన్నారు. కాంట్రాక్టు కార్మికులంతా ఐక్యంగా ఉండి సింగరేణి యాజమాన్యం కుటిలబుద్ధితో చేస్తున్న మెడికల్ టెస్ట్‌ల చర్యను వ్యతిరేకించి, తిప్పి కొట్టే విధంగా పోరాడాలని విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీల చిల్లర రాజకీయం

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖనిలో కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీల చిల్లర రాజకీయం యుపెంతందరి నేషలిస్ట్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్న కుమార్ అన్నారు. స్థానిక గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఫ్లెక్సీ హోల్డింగ్‌కు నేషనలిస్ట్ కాంగ్రెష పార్టీ తరుపున రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ సెప్టెంబర్ 10 నుంచి 17వ తేదీ వరకు రోజుకు వెయ్యి రూపాయల చొప్పున చెల్లించి ఫ్లెక్సీ బోర్డులను గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఏర్పాటు చేయడం జరిగిందని, 15 సెప్టెంబర్ రాత్రి గోదావరిఖని నుంచి నిమజ్జనానికి తరలుతున్న గణనాథులకు స్వాగతం పలుకుతూ ఎన్‌సిపి పార్టీ నాయకులు ఫ్లెక్సీని ఏర్టాపు చేయడం, 16వ తారీఖు ఉదయం 11గంటల వరకు ఉన్న ఫ్లెక్సీని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రతిపక్ష పార్టీ ఎన్‌సిపి ఫ్లెక్సీలకు అనుమతి ఉన్న, అకారణంగా ఏజెన్సీని బెదిరింపులకు గురి చేస్తూ, పార్టీ ఫ్లెక్సీపై కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారని, ఇదేమని ప్రశ్నిస్తే కాంగ్రెస్ నాయకులు బెదిరింపులకు గురి చేస్తున్నారని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడతామంటూ కార్యకర్తలను బెదిరిస్తున్నారని, ప్రతిపక్షం, అధికార పక్షం రెండు ఉంటేనే ప్రజాస్వామ్యమని, అసలు ప్రతిపక్ష పార్టీలు కనపడకూడదంటే అది రాచరికమా, డిక్టేటర్ షిప్ ఆ అని ప్రశ్నించారు. దీన్ని ప్రజలు గమని స్తున్నారని తెలిపారు. దీనిపై ఎన్‌సిపి నాయకులు చెన్నూరి నాగరాజు, నాగుల శివ కుమార్, మొలుగూరి మహేష్, ఎండి. ముజాహిద్, తాటిపల్లి ప్రవీణ్ తదితరులు అసహనం వ్యక్తం చేశారు.

# బై...బై... గణేషా

## - ఘనంగా గణేష్ నిమజ్జన వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

గణేష్ నవరాత్రుత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజులు విశేష పూజలు అందుకున్న గణనాథులు గంగమ్మ ఒడికి చేరారు. సోమవారం పెద్దపల్లిలో గణేష్ నిమజ్జన వేడుకలు ఘనంగా జరిగాయి. పెద్దపల్లిలో ఆయా ఏరియాల్లో ఏర్పాటు చేసిన గణనాథులకు చివరి రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి వద్ద పూజలందుకున్న పలు సామగ్రికి వేలం నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో వినాయకున్ని ఎక్కించి పెద్దపల్లి పట్టణంలోని వీధుల గుండా ఊరేగించారు. డప్పుచప్పులు మధ్య చిన్నారులు, పెద్దలు రంగులు జల్లుకుంటూ నృత్యాలు చేస్తూ ఊరేగింపు చేపట్టారు. తమ ఇండ్ల ముందుకు వచ్చిన గణేషునికి భక్తులు స్వాగతం పలికి టెంకాయ సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. అయితే గణనాథుల ఊరేగింపుతో పెద్దపల్లి పట్టణం మారుమోగింది. స్థానిక మినీ ట్యాంక్ బండ్ వద్ద నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఊరేగింపు



అనంతరం నిమజ్జనంకు వచ్చిన గణనాథులను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, కౌన్సెలర్ నూగిల్ల మల్లయ్య, శ్రీమాన్ పూజలు చేసి ప్రత్యేక క్రేన్ ద్వారా నిమజ్జనం చేయించారు. కాగా నిమజ్జన వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా డిసిపి చేతన, పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణ నేతృత్వంలో పోలీసులు గట్టి బందోబస్తు కల్పించగా, మున్సిపల్,

# ప్రశాంతంగా గణేష్ నిమజ్జన కార్యక్రమాలు

ఎలిగేడు,ప్రభాతవార్త :

తొమ్మిది రోజులు భక్తులు పూజలు అందుకున్న లంబోదరుడు వినాయకుని నిమజ్జన కార్యక్రమం మండలంలో ప్రశాంతంగా నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వినాయకునికి ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. డప్పు చప్పులతో అంగరంగ వైభవంగా వినాయకున్ని సాగనంపేందుకు రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించిన వాహనాల మీద ఎక్కించి ప్రత్యేక పూజలు అనంతరం చెరువుల్లో నిమజ్ఞనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జూలపల్లి ఎస్ఐ ఎన్.శ్రీధర్ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.



# గణేష్‌ని నిమజ్జనం సందర్భంగా పట్టిష్టమైన భద్రత

ఓదెల,ప్రభాతవార్త :



ఓదెల మండలం గణేష్ నవరాత్రులు ముగించుకొని పోత్కపల్లి పోలీస్ పరిధిలోని వివిధ గ్రామాల వద్ద గణపతి నిమజ్జనం సందర్భంగా వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకార్యలు కలగకుండా,ఎలాంటి అవాంచనీయా సంఘటనలు,ప్రమాదాలు జరగకుండా పట్టిష్టమైన భద్రత,ఏర్పాటు చేయాలని,సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి సూచించారు. సోమవారం రోజున పొత్కపల్లి పోలీస్ స్టేషన్ సందర్శించి పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జి.అశోక్‌రెడ్డి,ఏఎస్ఐ ఎస్.సుధాకర్,హెడ్ కానిస్టేబుల్ సుధాకర్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఎస్సై అశోక్‌రెడ్డి మాట్లాడుతూ వివిధ గ్రామాలలో గణపతి నిమజ్ఞనం సందర్భంగా భక్తులకు ఎలాంటి అవతరణ్య సంఘటనలు జరగకుండా గ్రామాలలో పట్టిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.

# పెద్దపల్లి వార్త

పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

# మాజీ సిఎం కెసిఆర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, ప్రభాతవార్త.



రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌ను రామగుండం మాజీ ఎమ్మె ల్యే కోరుకంటి చందర్ సోమవారం కలిశారు. ఈ సందర్భంగా సోమవారం పలువురు ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలతో కలిసి మాజీ సిఎం కెసిఆర్‌ను ముఖ్యమంత్రి కెసిఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారు కాసేపు ముచ్చటించారు.

# ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



ప్రముఖ సివిల్ ఇంజనీర్ మోక్ష గుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకొని సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో సోమవారం ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్ హాజరై విశ్వేశ్వరయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విశ్వేశ్వరయ్య దేశానికి చేసిన సేవలను కొనియాడారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని మనం కూడా నీతివంతంగా జాతి అభివృద్ధికి మనవంతు పాత్ర నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ దాసరి వెంకటేశ్వర్ రావు, పర్సనల్ మెనేజర్ కిరణ్ బాబు, ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ ఆరెల్లి పోశం, సిఎంఓఎఐ ప్రతినిధి క్రాంతి కుమార్, ఎజిఎం సివిల్ నాగేశ్వర్ రావు, ఎజిఎం ఐఈడి ఆంజనేయులు, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, పర్సనల్ మెనేజర్ రవీందర్ రెడ్డి, డిజిఎం ఫైనాన్స్ ధనలక్ష్మి బాయి, డిజిఎం క్వాలిటీ సాయి ప్రసాద్, సీనియర్ పిఓ హనుమంత రావు తదితరులున్నారు.

# ప్రపంచ ఓజోన్ దినోత్సవ వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 బంగ్లాస్ ఏరియాలో ప్రపంచ ఓజోన్ దినోత్సవంను పురస్కరించుకొని ఓజోన్ పొరను రక్షించండి... భూమిపై జీవితాన్ని రక్షించండి అనే నినాదంతో ప్రపంచ ఓ జోన్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం డి.లలిత్ కుమార్ హాజరై మాట్లాడుతూ మనం ఓజోన్ పొర రక్షణకై కలిసి కట్టుగా అందరిలో అవగాహన తీసుకు రావడానికి సమన్వయంతో పని చేయాలని పిలునిచ్చారు. ఈ కార్యక్రమంలో సింగరేణియన్, గ్రీన్ వారియర్ జెవిఎస్ చంద్రశేఖర్, జిఎం సేఫ్టీ ఆర్జీ రీజియన్ కెహెచ్ఎన్ గుప్తా, ఏరియా ఇంజనీర్ దాసరి వెంకటేశ్వర్ రావు, పర్సనల్ మెనేజర్ కిరణ్ బాబు, ఎసిఎంఓ కిరణ్ రాజ్‌కుమార్, ఎజిఎం సివిల్ నాగేశ్వర్ రావు, 11 గ్రూప్ ఏజంట్ చిలక శ్రీనివాస్, వర ప్రసాద్ తదితరులున్నారు.

# ఈ నెల 20న నక్కలగండి ప్రాజెక్టుకు మంత్రులు రాక





**...ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టును పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బాలు నాయక్**

**..మంత్రులు దిగే హెలీపాడ్ ప్రదేశం పరిశీలన**

**చందంపేట,16సెప్టెంబర్,ప్రభాతవార్త:** ఉమ్మడి నల్లగొండ జిల్లా పెండింగ్ పనుల పరిశీలనలో భాగంగా చందంపేట మండలంలోని నక్కలగండి ప్రాజెక్టు కు ఈ నెల 20న తెలంగాణ రాష్ట్ర మంత్రులు విచ్చేయనున్నట్లు దేవర కొండ శాసన సభ్యులు బాలు నాయక్ తెలిపారు.సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శ్రీశైలం ఎడమగట్టు టన్నెల్ ప్రాజెక్టును సందర్శించడానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఆర్‌అండ్‌బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, నల్లగొండ ఎంపి రఘువీర్‌రెడి,భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్‌రెడ్డి ,అదేవిదంగా ఉమ్మడి నల్లగొండ శాసన సభ్యులు,శాసన మండల సభ్యులు పాల్గొననున్నారని తెలిపారు.వారి రాక సందర్భంగా సోమవారం అచ్చంపేట మండల పరిధిలోని మన్నేవారిపల్లి దగ్గర ఎస్ఎల్‌బిసి పెండింగ్ ప్రాజెక్టును ఎమ్మెల్యే సందర్శించి ,పార్టీ శ్రేణులు,అధికారులతో కలిసి సభస్థలాన్ని ,హెలీపాడ్ స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా బాలు నాయక్ మాట్లాడుతూ కరువు పీడిత నల్లగొండ జిల్లాకు సాగునీరు అందించాలన్న దశాబ్దాల కల ఇంకా మిగిలిందని రైతుల కల నెరవేరేలా 3 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో పునులు మొదలయ్యాయని అన్నారు.నిర్ణీత గడువులోగా పూర్తి కావాల్సి న ప్రాజెక్టు పనులు ఇప్పటికీ అతీ గతి లేకుండా పోయిందని ,బిఆర్ఎస్ ప్రభుత్వం 10ఏళ్ల పాలనలో ఉన్నా ఒక్క అడుగు ముందుకు పడలేదని అన్నారు.నక్కలగండి ప్రాజెక్టు కాంగ్రెస్ హయాంలో రాజశేఖర్‌రెడ్డి ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు శంకుస్థాపన జరిగిందని,నేడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి సహకారంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టు పనులు పూర్తి చేసి సాగు తాగు నీరు అందించేవిదంగా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం అందించి వారిని ఆదుకుంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా ఇరిగేషన్ శాఖ అధికారులు ,దేవరకొండ ఆర్డీవో రాముల, నాయకులు ,మాజి ఎంపిపి గోవింద్ యాదవ్, మాజి మార్కెట్ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య,ఎండి సిరాజ్‌ఖాన్, కాంగ్రెస్ పార్టీ చందంపేట మండల అధ్యక్షులు బద్య నాయక్, సాయి రాథోడ్,ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లెక్సీని చింపిన గుర్తు తెలియని వ్యక్తులు

–రాజకీయ ఎదుగుదల ఓర్వలేకనే ఇలాంటి విఘాతాలు



**నల్లగొండ, సెప్టెంబరు 16 ప్రభాతవార్త:** నల్లగొండ జిల్లా కేంద్రంలోని 30వ వార్డులో ఫ్లెక్సీ ని చింపి వేయడం సోమవారం కలకలం రేపింది. గతంలో ఎన్ఎస్‌యుఐ నల్లగొండ జిల్లా జనరల్ సెక్రటరీగా పనిచేసి ప్రస్తుతం యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడుగా ఉన్న షేక్ జహంగీర్ ఫ్లెక్సీ ని గుర్తు తెలియని దుండగులు చింపి వేశారు. తన రాజకీయ ఎదుగుదల ఓర్వలేకనే ఇలాంటి విఘాతాలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపిస్తున్నారు. రాజకీయ పరంగా ఎదుర్కొనే శక్తి లేకనే ఇలాంటి చిల్లరచేష్టలు చేసి రాక్షస ఆనందం పడే వారికి త్వరలో బుద్ధి చెప్తామన్నారు. తన ఫ్లెకీ ్స చించిన ఎంతటి వారైనా వదిలిపెట్టేది లేదని టౌటౌన్ పోలీస్‌స్టషన్‌లో ఫిర్యాదు చేస్తానని పేర్కొన్నారు.

# నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

*డిండి, సెప్టెంబర్ 16,ప్రభాతవార్త*



గణేష్ నిమజ్జనం నేపథ్యంలో మండలకేంద్రంలోని డిండి చెరువువద్ద ఏర్పాట్లను మండల తహశీల్దార్ ఆంజనేయులు, ఎంపిడిఓ డానియేల్‌లు పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ అధికారికి జంగయ్యకు పలు సలహాలు,సూచనలు అందజేశారు. అందుబాటులో ఉంటూ క్రేన్లను ఏర్పాటుచేసి నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా చూడాలని సూచించారు.

# నాటి సాయుధ పోరాట నిలయాలు...నేడు విద్యాలయాలు





*చిట్యాల రూరల్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:*


చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి కేంద్రంగా రజాకార్లకు నాయకత్వం వహించిన సయ్యద్ మక్బూల్ గ్రామంలోనే నివాసం ఏర్పాటు చేసుకొని అరాచకాలు కొనసాగించాడు. ఇందుకుగాను గ్రామంలోనే తన అవసరాలకు అను గుణంగా భవనాన్ని నిర్మించుకున్నాడు. ఈ భవనం నిర్మించే సమయం లో పునాదుల్లో మహిళలను సజీవంగా పాతి పెట్టినట్లు గ్రామస్తులు చెబుతుంటారు. తెలంగాణ విమోచనం అనంతరం మక్బూల్ పై సాయుధ పోరాట యోధులు, వివిధ గ్రామాలకు చెందిన యువకులు దాడి చేయడంతో తప్పించుకున్నాడు. అనంతరం మక్బూల్ ఇంటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. అందులో ప్రస్తుతం ప్రభుత్వం ప్రాథమిక పాఠశాల నిర్వహిస్తున్నారు.

**పెద్దకాపర్తిలో నాటి పోలీస్ స్టేషన్...**

స్వాతంత్ర్యానికి ముందే చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేశారు. తెలంగాణ విమోచనం కోసం పోరాటం చేసిన అనేక మందిని ఈ పోలీస్ స్టేషన్‌లోనే నిర్భందించి అక్కడి నుంచి వరంగల్ లేదా ముషీరాబాద్ జైలుకు పంపేవారని అప్పటి ఉద్యమకారులు చెబుతుంటారు. ఈ పోలీస్‌స్టేషన్ భవనంలో ప్రస్తుతం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నిర్వహిస్తున్నారు.

# కల్యాణలక్ష్మి పేదలకు వరం : ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి

*పెద్దవూర, సెప్టెంబరు 16 ప్రభాతవార్త:*



కల్యాణలక్ష్మి పేదలకు వరమని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సంక్షేమ ఫలాలు అందేవిధంగా చేయడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. పేదవారికి సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత ం కృషి చేస్తుందన్నారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ ్యేయ మన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీవైస్ చైర మ్రన్ కర్నాటి లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మల చంద్రశేఖర్ రెడ్డి, తహసీల్దార్ సరోజ పావని, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పబ్బు యాదగిరి గౌడ్, గుంటుక వెంకట్ రెడ్డి, అబ్బిడి కృష్ణారెడ్డి, కర్నాటి మధుసూదన్ రెడ్డి, కర్నాటి మునిరెడ్డి, కిలారి మురళి, హైమద్ ఆలీ, కోట అంజయ్యయాదవ్, ఊరె వెంకన్న, నాయకులు,కార్యకర్తలు తదితరుల పాల్గొన్నారు.

# ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు

*హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 16:*

వినాయక నిమజ్జన వేడుకలు సోమవారం హాలియా మున్సిపాలిటీ పరిధిలోని 14వ మైలు వద్ద నల్లగొండ జిల్లా కేంద్రంలో కొలువైన గణనాథుల అదే సాగర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుంచి భారీ బందోబస్తే నడుమ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిమజ్జన వేడుకలను పలు శాఖల అధికారులు సమన్వయంతో ఘనంగా నిర్వహించారు. ఈనెల 16 నుంచి 18వ తేదీ వరకు 3రోజుల పాటు 14వ మైలు వద్ద నిమజ్జనానికి సంబంధించిన విధులను నిర్వహించే అయా శాఖల అధికారులను మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ కలెక్టర్ అదేశాల మేరకు షిఫ్ట్‌ల వారిగా డ్యూటీల్లో నియమించారు. 2 భారీ క్రేన్లు, పోలీస్, రెవిన్యూ, విద్యుత్, అరోగ్య శాఖ మత్స్య శాఖ పంచాయతీ రాజ్, మున్సిపాల్ అదికారులు విదుల్లో నిమగ్నమయ్యారు. రాత్రి 7 గంటల నుంచి 14వ మైలుకి ఒక్కక్కటి వినాయక విగ్రహాలు నిమజ్జనానికి చేరుకున్నాయి. అంతకు ముందు యువకులు కేరింతలు, డప్పుచప్పట్లు, బాంబుల మోతలు, నృత్యాలతో గణనాథుని శోభయాత్ర ఉత్సాహంగా నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జయశ్రీ, ఎంపీడీవో సుజాత, సీఐ జనార్ధన్‌గౌడ్, మున్సిపాల్ కమీషనర్ రామదుర్గారెడ్డి, చైర్‌పర్సన్ యడవల్లి అనుపమనరేందర్‌రెడ్డి, అదికారులు ఏఈలు బాలునాయక్,



గోపినాథ్, సైదులు, మారయ్య, కల్పన, రాజునాయక్, రామకృష్ణ, నరేష్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

**సర్కిల్ పోలీస్ సిబ్బంది భారీ బందోబస్తు:** హాలియా సీఐ జనార్ధన్‌గౌడ్ అధ్వర్యంలో నిమజ్జన వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు. సర్కిల్ ఎస్.ఐ.లు సతీష్‌రెడ్డి, గోపాలరావు, ప్రసాద్‌లతో పాటు మరో 50 మంది పోలీస్ సిబ్బందితో నిరంరతం పర్యవేక్షించారు.

# రాజమ్మ మృతి పట్ల సంతాపం తెలిపిన నాయకులు



**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త** మండల కేంద్రానికి చెందిన రాపర్తి రాజమ్మ అనారోగ్యంతో అకాల మరణం చెందారు. మండల గౌడ సంఘం నాయకులు ఆమె మృతి పట్ల సంతాపం తెలుపుతూ ఆమె మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.నివాళులు అర్పించిన వారిలో అచ్చాలు, శ్రీనివాస్,ముత్తయ్య, తదితరులు ఉన్నారు.

# బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి స్పందన

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలంలో సోమవారం చేపట్టిన బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి స్పందన

లభించింది. మండలంలోని కిష్టంపేట, బండపల్లి, జోగాపూర్, రామారావు పల్లె, సనుగుల గ్రామాల్లో బిజెపి పార్టీ చందుర్తి మండల అధ్యక్షులు పొం చెట్టి రాకేష్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లాడి రమేష్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్య క్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా అల్లాడి రమేష్ మాట్లాడుతూ బిజెపి విధానాలు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల్లోకి చొచ్చుకొని పోయాయని, చాలా మంది ప్రజలు స్వచ్ఛందంగా బిజెపిలో చేరుతున్నారని, మరోసారి ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలు గల పార్టీగా బిజెపి రికార్డు నెలకొల్పడం ఖాయమని అన్నారు. ప్రతి వ్యక్తి జాతీయ భావనతో బిజెపిలో సభ్యత్వం తీసుకోవాలని అన్నారు. దేశ భవిష్యత్ యువత చేతుల్లోనే ఉందని, బిజెపి పార్టీ దేశం కోసం, ధర్మం కోసం పని చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పలు వినాయక మండపాల వద్ద స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సభ్యత్వ నమోదు చందుర్తి మండల ఇన్‌చార్జిలు చిర్రం తిరుపతి, పేరుక గంగరాజు, బిజెవైఎం అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ తదితరులున్నారు.

## వినాయక నిమజ్జన ఉత్సవాల్లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు ముదిగంటి రవీందర్ రెడ్డి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కేంద్రంలో సోమవారం వినాయక నవరాత్రులు ముగించుకొని నిమజ్జనానికి బయలుదేరుతున్నా గణనాథులకు స్వాగతం పలుకుతున్న బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు ముదిగంటి రవీంధర్‌రెడ్డి,వెంట సీనియర్ నాయకులు ఎసిఎస్ రాజు,అంకర్ సుధాకర్,అరవ లక్ష్మి,లింగంపేట శ్రీనివాస్,తాకుర్ కిషోర్‌సింగ్,బిట్టు,జిల్లా అధ్యక్షులు బోయిని పద్మాకర్,విహెచ్‌పి పట్టణ అధ్యక్షుడు .జిట్టవేణి అరుణ్‌కుమార్,గాజోజు సంతోష్,పరందమూ,మహేంధర్, అనురాధ,కవోష్ట, గణేష్ ఉత్సవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణనాథుడి నిమజ్జనం

తరిగొప్పుల, సెప్టెంబరు 16 ప్రభాతవార్త :



తరిగొప్పుల మండలకేంద్రంతోపాటు అన్ని గ్రామాలలోని వీధులలో ఏర్పాటు చేసిన గణనాథుడికి అశేష పూజలు నిర్వహించి సోమవారం గంగమ్మ ఒడికి చేర్చారు. ఈసందర్భంగా నిర్వహించిన భోభాయాత్ర కన్నుల పండువగా నిర్వహించారు. మండలకేంద్రంతోపాటు అన్ని గ్రామాలల ఏర్పాటు చేసిన వినాయకమండపాలలో ప్రత్యేకపూజలు నిర్వహించిన అనంతరం భక్తులు భజనలు, డీజేలు, డప్పుచప్పుళ్ల మధ్య ఊరేగింపు నిర్వహించారు. చిన్నారుల కేరింతలు, కోలాటాలు, యువకులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటు ఉత్సాహంగా శోభాయాత్ర నిర్వహించారు. గణనాథ నిమజ్జన స్థలాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు, గ్రామపంచాయతీ సిబ్బంది పటిష్ట బందోబస్తు ఏర్పాటుచేశారు.

## ఘనంగా గణనాథుల నిమజ్జనం

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలో తొమ్మిది రోజులుగా నిర్వహిస్తున్న గణపతి నవరాత్రోత్సవాలు సోమవారం నిమజ్జనంతో ఘనంగా ముగిశాయి.మండల వ్యాప్తంగా నవరాత్రులు గణనాథునికి భక్తిశ్రద్ధలతో పూజలు పలు మండపాల వద్ద నిర్వాహకులు గణపతి పలు మండపాల వద్ద నిర్వహకులు గణపతి లాటరీ నిర్వహించారు.బహుమతులు అందజేశారు. గణనాథుని నవరాత్రోత్సవాల్లో భాగంగా తుంగూర్ గ్రామంలో పద్మశాలి సేవ సంఘం,శ్రీకృష్ణ యాదవ సంఘ వినాయకులు నిమజ్జనానికి ఆనంద్ ఉత్సాహాలకు డిజె డాన్యులతో బ్యాండ్ మేళాల మధ్య యువకులు, యువతులు,మహిళలు డ్యాన్సులు చేస్తూ నిమజ్జనం పాల్గొన్నారు.బీర్‌పూర్ పోలీసుల ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.ప్రశాంతంగా నిమజ్జనం జరిగేలా చర్యలు తీసుకున్నారు.నిమజ్జనంలో పలు సంఘాల కార్యవర్గ సభ్యులు యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఉజ్జయిని మహంకాళి అమ్మను దర్శించుకున్న మాజీ మంత్రి రాజేశంగౌడ్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఉజ్జయిని మహంకాళి మాత,ఓకాంరేశ్వర్ స్వామివారిని మాజీ మంత్రి జి.రాజేశంగౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు.ఈ సందర్భంగా నర్మదానదిలో ఒంకారేశ్వర స్వామివారికి రాజేశంగౌడ్.తమ కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారికి భస్మాభిషేకం నిర్వహించారు.తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని రాజేశంగౌడ్ ప్రార్థించారు.

## నిల్వవుంచిన రేషన్ బియ్యం పట్టివేత


దేవరుప్పుల, సెప్టెంబరు 16 ప్రభాతవార్త :

అక్రమంగా రవాణా చేసేందుకు నిల్వ వుంచిన రేషన్ బియ్యాన్ని సోమవారం దేవరుప్పుల ఎస్ఐ సృజన్‌కుమార్ పట్టుకున్నారు. మండలంలోని సీతే తండా గ్రామానికి చెందిన గుగులోతు యాకు తండ్రి కోబా ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన దాదాపు 3.5క్వింటాళ్ల రేషన్ బియ్యం ఉన్నాయనే పక్కా సమాచారంతో తనిఖీలు చేసి పట్టుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. రేషన్ బియ్యాన్ని బహిరంగ మార్కెట్‌లో విక్రయించినా, ఎవరైనా కొన్నా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ సృజన్‌కుమార్ హెచ్చరించారు.

# వేములవాడ వార్త

## న్యాయం చేయాలంటూ సెల్ టవర్ ఎక్కిన ఆశిరెడ్డిపల్లె రైతు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం ఆశిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన బొజ్జగట్టు పున్నాలు అనే వ్యక్తి తన తమ్ముడితో భూ వివాదాలు నడుస్తున్నాయని, తన తమ్ముడు అధికారుల అండదండలు చూసుకొని తనను ఇబ్బంది పెడుతున్నాడని సోమవారం చందుర్తిలోని పోలీస్ స్టేషన్ సమీపంలోని సెల్ టవర్ ఎక్కి ఆందోళనకు దిగాడు. అధికారులు స్పందించి తనకు న్యాయం చేస్తేనే కిందకు దిగుతానని నిరసన వ్యక్తం చేశాడు. ఇది గమనించిన సిఐ వెంకటేశ్వర్లు రెవెన్యూ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో పున్నాలు టవర్‌పై నుంచి కిందకు దిగాడు. తమ భూమి సమస్యను పలుమార్లు పోలీసుల దృష్టికి తీసుకు వెళ్లిన తమకు న్యాయం చేయడం లేదని బాధితుడు పున్నాలు భార్య దేవేంద్ర ఆవేదన వ్యక్తం చేసింది. ఈ విషయమైన చందుర్తి సిఐ వెంకటేశ్వర్లును వివరణ కోరగా సోదరుడు మోహన్ వ్యవసాయ బావి నుంచి నీళ్లు ఇప్పించాలని టవర్ ఎక్కాడని, ఈ విషయంపై ఇరు వర్గాలను కౌన్సెలింగ్ చేయడం జరుగుతుందని సిఐ తెలిపారు.

## ఆత్మహత్య యత్నం చేసిన వ్యక్తిపై కేసు నమోదు

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం ఆశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన అన్నదమ్ములు బొజ్జగట్టు మోహన్, పున్నాలు మధ్య కొన్ని సంవత్సరాల నుంచి బూ వివాదం జరుగుతుందని, ఈ ఈ భూవివాదంపై పెద్దల సమక్షంలో మాట్లాడుకున్న సమస్య పరిష్కారం కాకపోవంతో ఈ విషయంలో కలత చెంది సోమవారం బొజ్జ గట్టు పొన్నాలు సెల్ టవర్ ఎక్కి ఆత్మహత్యకు యత్నించగా చందుర్తి సిఐ గాండ్ల వెంకటేశ్వర్లు తగిన న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో పున్నాలు టవర్ దిగాడు. దీంతో పున్నాలపై ఆత్మహత్య యత్నం కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. ఈ సంఘటనలో ఇప్పటికే ఇద్దరిపై రెండు కేసులు నమోదు చేయడం జరిగిందని సిఐ తెలిపారు. ప్రజలు తమ సమస్యలను పోలీస్ స్టేషన్, అధికారుల దృష్టికి తీసుకు వచ్చి పరిష్కరించుకోవాలని బెదిరింపు చర్యలకు పాల్పడవద్దని, అలాంటి వారిపై చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు.

## ఘనంగా గణేష్ నిమజ్జనం

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలంలో గణేష్ నిమజ్జనాన్ని సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. నవరాత్రుత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న గణనాథున్ని సోమవారం డప్పుచప్పుళ్లు, భాజాభజంత్రాలు, డిజె సౌండ్స్ మధ్య నిమజ్జనం చేశారు. చందుర్తి మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాలక్ష్మి ్ర ఆలయంలో నెలకొల్పిన గణనాథుడు భజన కార్యక్రమాలతో నిమజ్జనానికి తరలారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్, తిప్పని శ్రీనివాస్, మొగిలయ్య, మేడిశెట్టి రాజు, షిరిడి మల్లేశం, రాజు తదితరులున్నారు. అలాగే అన్ని గ్రామాల్లో గణేష్ నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎలాంటి గొడవలు జరగకుండా సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.



## దృఢ సంకల్పంతో ముందుకు వెళ్తే ఏదైన సాధ్యం

**-బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు**

**-డాక్టరేట్ పొందిన వేముల కాశాగౌడ్‌కు ఘనంగా సన్మానం**

గంభీరావుపేట, ప్రభాతవార్త:




ఎవరైన తమ లక్ష్యం నెరవేర్చుకోవాలంటే దృఢ సంకల్పంతో ముందుకు వెళ్తే సాధ్యపడుతుందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు అన్నారు. గంభీరావుపేట మండలం శ్రీగాధ గ్రామానికి చెందిన వేముల కాశాగౌడ్ డాక్టరేట్ పొందిన సందర్భంగా స్థానిక పంచాయితీ కార్యాలయం ఆవరణలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుమూల గ్రామంలోని మధ్యతరగతి రైతు కుటుంబంలో పుట్టిన కాశాగౌడ్ డాక్టరేట్ పొందడం అభినందనీయమన్నారు. సహకార సంఘాలపై తను చేసిన పరిశోధనలు రైతులకు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. విద్యార్థులు, యువకులు కాశాగౌడ్‌ను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని కోరారు. డాక్టరేట్ పొందిన కాశాగౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కత్తుల బాబు, నాయకులు ఆకారపు కాశి, బాలరాజు, యాదగౌడ్, వెంకటస్వామి, శ్రీనివాస్, కార్తిక్, గణేష్, ప్రశాంత్, మల్లేష్, రాము, సంపత్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమం ప్రారంభం

జనగామ టౌన్, సెప్టెంబరు 16 ప్రభాతవార్త :

జనగామ మున్సిపాలిటీలో ఈనెల 17వ తేదీ నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు స్వచ్ఛతాహీ సేవా -2024 కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జనగామ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈసందర్భంగా పట్టణంలో చేపట్టే కార్యక్రమాలపై మున్సిపల్ కార్యాలయంలో సోమవారం సంబంధిత సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వచ్ఛతాహీ సేవా-2024లో చేపట్టబోయే కార్యక్రమాలను మున్సిపల్ కమిషనర్ వివరించారు. స్వచ్ఛత ప్లెడ్జ్, డోర్ టు డోర్ అవగాహన కార్యక్రమం, ప్రతీ వార్డులో సభ ఏర్పాటు, మానవహారం, సెల్ఫీ పాయింట్, విద్యార్థులకు స్వచ్ఛభారత్‌పై పోటీలు నిర్వహించడం, స్వచ్ఛతా రన్ కార్యక్రమంతోపాటు శుభ్రం చేయాల్సినటువంటి చెత్తవేసే ప్రదేశాలను గుర్తించడం లాంటి కార్యక్రమాలను సిబ్బందికి వివరించారు. అవగాహన కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ మహిపాల్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ గోపయ్య, మేనేజర్ జి.రాములు, వార్డు అధికారులు, శానిటరీ జవాన్లు, మెప్మా సిబ్బంది, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## క్యాంపు కార్యాలయం పనులు త్వరగా పూర్తిచేయాలి


పాలకుర్తి, సెప్టెంబరు 16 ప్రభాతవార్త :



పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పనులను 15రోజుల్లో పూర్తిచేయాలని కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని సందర్శించి పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాలని తెలిపారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు చిట్యాల శ్వేత, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, మాజీ ఎంపీపీలు గడ్డం యాకసోమయ్య, కారుపోతుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, ఆదినారాయణ, చక్రాల రఘు, జలగం కుమార్, భాస్కర్, రమేష్, యాకయ్య, సలీం, కృష్ణమూర్తి, వెంకన్న, ఎల్లయ్య, వహీద్, సలాం, హరిలాల్‌నాయక్ పాల్గొన్నారు.

## పార్వతీ తనయుడికి ప్రత్యేకపూజలు

రఘునాథపల్లి, సెప్టెంబరు 16 ప్రభాతవార్త :



పార్వతి తనయుడు గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా తొమ్మిదిరోజులు అత్యంత వైభవంగా కన్నుల పండు వగా నిర్వహించారు. ఎక్కడ చూసినా పండుగ వాతవరణం నెలకొంది. సోమవారం మండలకేంద్రంలోని వివిధ మండపాల వద్ద గణనాథుడికి ప్రత్యేకపూజలు నిర్వహించి మహా అన్నప్రసాద వితరణకార్యక్రమం ఏర్పాటుచేశారు. విజన్ యూత్ గుండ్లగడ్డ యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు ఏర్పాటు చేయగా మాజీ ఎంపీపీ కుమార్ పాల్గొని వినాయకుడికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అదేవిధంగా మహిళలు కుంకుమ పూజ, అభిషేకాలు, నైవేద్యాలు సమర్పించారు. అనంతరం ఘనంగా శోభాయాత్ర నిర్వహించి నిమజ్జనానికి తరలించారు. ఈసందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ నరేష్‌యాదవ్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆయా మండపాల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు, యువకులు పాల్గొన్నారు.




## వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన మంథని సిఐ

ముత్తారం, ప్రభాతవార్త.



గణేష్ నవరాత్రుత్సవాల్లో భాగంగా సోమవారం గణేష్ నిమజ్జనాన్ని పురస్కరించుకొని ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామ సమీపాన గల చెరువులో నిమజ్జనకు చేపట్టిన ఏర్పాట్లను ఉదయం మంథని సిఐ రాజు గౌడ్ పరిశీలించారు. నిమజ్జన వేడుకలను ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. పోలీసుల శాఖ సూచనల ప్రకారం భక్తులు గణనాథులను నిమజ్జనం చేయాలని సూచించారు. ఎలాంటి సంఘటనలకు తావు లేకుండా మండపాల నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు. ఆయన వెంట ముత్తారం ఎస్ఐ జి.నరేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్ల బాలాజీ, నాయకులు గట్టు సదయ్య తదితరులున్నారు.

## గీతజ్ఞాన యజ్ఞం కరపత్రం ఆవిష్కరణ

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్లపల్లి మండల కేంద్రంలోని మార్కండేయ దేవాలయంలో గీతా జ్ఞాన యజ్ఞం కరపత్రాన్ని వక్తలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మార్కండేయ సమావేశం మందిరంలో ఈ నెల 24వ తేదీ నుంచి ప్రతి రోజు సాయంత్రం 6గంటలకు గీత జ్ఞాన యజ్ఞంపై ఉపన్యాస కార్యక్రమంతోపాటు శ్రీశ్రీశ్రీ యజ్ఞానంద స్వామిచే కర్మయోగంపై ప్రవచనాలు ఉంటాయని అన్నారు. ఐదు రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వక్తలు పేర్కొన్నారు. అలాగే ప్రతి రోజు ఉదయం 8.30 గంటల నుంచి 10గంటల వరకు పద్మ నగర్ శ్రీ గాయత్రి ఆశ్రమంలో శివారాధ క్షమాపణ స్తోత్రంపై ప్రవచనాలు ఉంటాయని తెలిపారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో అధ్యక్షులు సజ్జనం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నల్లసత్యనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ మోతిలాల్, కోశాధికారి మెరుగు మల్లేశం, కార్యవర్గ సభ్యులు చంద్రప్రసాద్, గీత ప్రచార సమి అధ్యక్షులు కోడం నారాయణ, ప్రధాన కార్యదర్శి జనపాల శంకరయ్య, పద్మశాలి సంఘం అధ్యక్షులు రాపల్లి ఆనందం, యువజన సంఘం అధ్యక్షులు మచ్చ శ్రీనివాస్, అంకారపు రవి, గజబింకర్ రాజన్న, మోర లక్ష్మిరాజం, మోర శ్రీహరి, కోడం రమేష్, సామల గణేష్ తదితరులున్నారు.

# గంగమ్మ ఒడిలోకి గణనాథుడు

*జనగామ టౌన్, సెప్టెంబరు 16 ప్రభాతవార్త :*

తొమ్మిదిరోజుల పాటు అశేష పూజలు అందుకున్న విఘ్నాలను తొలగించే వినాయకుడు సోమవారం గంగమ్మ ఒడిలోకి చేరాడు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన మండపాలల్లో నిలిపిన గణనాథులతో శోభాయాత్రలు కన్నుల పండువగా నిర్వహించారు. జిల్లాకేంద్రంతోపాటు జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాలు, వీధులలోని వినాయక మండపాలలో విఘ్నేశ్వరుడికి ప్రత్యేకపూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం మండపాలలో గణేషుడి వద్ద ఏర్పాటు చేసిన లడ్డూ, పెన్నులు, పుస్తకాలను వేలంపాట నిర్వహించగా భక్తులు వాటిని దక్కించుకుని సంతోషం వ్యక్తంచేశారు. అదేవిధంగా యువకులు, యువతులు ఉత్సాహంగా మండపాల వద్ద ఉట్టికొట్టే కార్యక్రమాలను ఏర్పాటు చేసి ఉట్టికొట్టిన అనంతరం గణనాథుడిని భక్తుల భజనలు, డీజేలు, డప్పుచప్పుళ్ల నడుమ చిన్నారుల కేరింతలు, కోలాటాలు, నృత్యాల మధ్య జై భోలో గణేష్ మహరాజ్ కీ జై అంటూ ఉత్సాహంగా శోభాయాత్ర నిర్వహించారు. నిమజ్జనం సందర్భంగా ఆయా మండలాల్లోని చెరువుల్లో గణనాథులను నిమజ్జనంకు తరలించగా, జనగామ జిల్లాకేంద్రంలోని గణనాథులను నెల్లుట్ల చెరువుల్లో నిమజ్జనానికి భక్తిశ్రద్ధల నడుమ తరలించి నిమజ్జనం చేశారు. ఈసందర్భంగా గణనాథ నిమజ్జన స్థలాలు, ఊరేగింపులలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీసీపీ రాజమహేంద్రనాయక్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసులు పటిష్ఠ బందోబస్తు మధ్య నిమజ్జనం కార్యక్రమాలు చేపట్టారు.

**– గణనాథునికి ఘనంగా అభిషేకాలు ప్రత్యేకపూజలు...:**

జిల్లాకేంద్రంలోని రెడ్డిస్ట్రీట్‌లో ఏర్పాటు చేసిన గణనాథుడికి సోమవారం ఉదయం వైభవోపేతంగా పంచామృతాలతో అభిషేకాలను నిర్వహించారు. ఈసందర్భంగా కాలనీ మహిళలు బొజ్జగణపయ్యను సంకీర్తనల మధ్య సుందరంగా అలంకరించి ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందచేశారు. అనంతరం కాలనీవాసులు గణనాథుడి లడ్డును వేలంపాట నిర్వహించారు. అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని గణనాథుడిని శోభాయాత్ర ద్వారా నిమజ్జనానికి తరలించారు.

# భూ నిర్వాసితులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే వారికి అండగా ఉద్యమిస్తాం

**-పరకాల నియోజకవర్గ ఇంచార్జి**

**డా.కాళీప్రసాద్, డా.విజయచందర్‌రెడ్డి**



సంగెం, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త

వరంగల్ జిల్లాలోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు ఇండస్ట్రియల్ పార్కు కోసం భూములు కోల్పోయినా భూ నిర్వాసితులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే వారికి బిజెపి అండగా ఉద్యమిస్తామని బిజెపి పరకాల నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ కాళీప్రసాద్, బిజెపి హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి పెసరు విజయచందర్‌రెడ్డిలు హెచ్చరించారు. వరంగల్ జిల్లాలోని సంగెం, గీసుగొండ మండల పరిధిలో నాటి టిఆర్‌ఎస్ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు కోసం రైతుల వద్ద నుండి 1250 ఎకరాల భూములు కోల్పోయిన రైతులకు నాటి ముఖ్యమంత్రి కేసిఆర్ రైతులకు ఇచ్చిన హామీలు ఇప్పటి వరకు నెరవేర్చకపోవడంతో ఈ నేపథ్యంలో 8 సంవత్సరాలు కావస్తున్నా రైతులు అగమ్య స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ సందర్భంగా సోమవారం రోజున సంగెం మండలం చింతలపల్లి గ్రామ శివారు ప్రాంతంలో గల టెక్స్‌టైల్ పార్కు పైలాన్ వద్ద భూ నిర్వాసితుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ కాళి ప్రసాద్ డా. పెసరు విజయచందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో కాళీప్రసాద్ మాట్లాడుతూ నాటి కేసిఆర్ ప్రభుత్వంలో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు గావించిందని, ఇందుకోసం రైతుల వద్ద 1250 ఎకరాలు పంట భూములు తీసుకున్నారని తెలిపారు. దీనికి దర్శకత్వం, కత, రచయిత, ఎవరయ్యా అంటే నాటి పరకాల నియోజకవర్గ ఇంచార్జి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, దీనికి భారీ స్కెచ్ వేసి రైతులకు మాయమాటలు చెప్పి ఈ పంటలు పండే భూములు కావని, ఈ బీడు భూములు మీకు ఏమి పనిచేస్తాయని మీరు గనుక టెక్స్‌టైల్ పార్కు ఇండ్రస్ట్రీ కోసం భూములు ఇస్తే మీకు మీ పిల్లలకు బంగారు భవిష్యత్ ఉంటుందని తరతరాలకు మీ కుటుంబ జీవనంలో ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా సు:ఖ సంతోషాలతో ఉంటారని, ఇంకా మరెన్నో కల్లబొల్లి మాటలు చెప్పి మాయ చేసి చివరికి మసిపూసి బెల్లం పూసిన మారేడు కాయ అరచేతిలో పెట్టి మోచేతితో నాకిచ్చినట్లుగా చేశారని ధర్మారెడ్డిపై దుయ్యబట్టారు. ప్రతి ఇంటికో ఉద్యోగం ఇప్పిస్తామని ఇందులోనే వంద గజాల ప్లాటు డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు కట్టిస్తామని వారికి హామి ఇచ్చారు. ఎకరానికి 9లక్షల95వేలు రైతుకు చెల్లించారు. నాడు కేసిఆర్ ప్రభుత్వం రైతు కుటుంబాలకు ఉద్యోగం కాని, వంద గజాల భూమి కాని ఇవ్వలేదని ఇందులో కొంత మంది రైతులకు డబ్బులు కూడా ముట్టలేదని అన్నారు. దీనిపై రైతులు నిలదీసి అడిగితే రైతులను నిర్లక్ష్యంగా అరెస్టులు చేస్తూ మజిలి మజిలి బైండోవర్ చేస్తామని పోలీసులు బెదిరించారని పోలీస్ వారు రైతులను బెదిరిస్తూ వచ్చారని చివరికి పోలీస్ కేసులు తప్పా వారికి మిగిలిందేమి లేదని అన్నారు. ఈ రైతుల పాపానికి మూల కారకుడైన ఒడిపోయిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పూర్తి బాధ్యులు కాగలడని అన్నారు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం పంట పండదని, రైతు ఏడ్చిన రాజ్యం ఎప్పుడు బాగుపడదని " వేటగాడు అడవికి వెళ్లి నెమలి గుడ్లను దొంగలిస్తే ఆ నెమలి కంట కన్నీరు పడితే ఆ వేటగాడి సంసారం సన్యాసంలో కలిసి పోయిందంటా అన్నట్లుగా అదేవిధంగా ధర్మారెడ్డి రైతుల ఉసురు తాకి పోయాడని రైతుల పాపం ఒడి గట్టుకున్నాడని ఇక ఆయనను ఎవరు కూడా పాపం అనే వారు లేరని ఇక శిక్ష అనుభవించక తప్పలేదని ఆయన దుయ్యబట్టారు. ఇప్పుడు వచ్చిన నూతన ప్రభుత్వ ముఖ్యమంత్రి ఇటీవల వరంగల్ జిల్లాలో పర్యటించినప్పుడు టెక్స్‌టైల్ పార్కుకు వచ్చినప్పుడు భూములు కోల్పోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని భూ నిర్వాసితులకు ఆనాడు కేసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారంగా వంద గజాల ప్లాటు అందులోనే ఇందిరమ్మ ఇండ్లు స్కూల్స్, హాస్పిటల్స్ ఒక మోడల్ కాలనీగా చేసి గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతానని ఆయన హామి ఇచ్చారని ఈ హామీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి త్వరితగతిన పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ప్రస్తుత ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి రైతులకు చేసిన పాపాన్ని రేవూరి ప్రక్షాళన చేసి రైతుల పక్షాన నిలబడాలని కాళీప్రసాద్ ఎమ్మెల్యేను కోరారు. ఇన్ని సంవత్సరాలు కావస్తున్న నేటి నూతన రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి రైతుల డిమాండ్లను నెరవేర్చే దాక భారతీయ జనతా పార్టీ రైతుల పక్షాన పోరాడుతుందని రైతుల కోసం ఎంత దూరంగా వెళ్లడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన గంటాపదంగా హెచ్చరించారు. అనంతరం డా.పెసరు విజయచందర్‌రెడ్డి మాట్లాడుతూ నాటి కేసిఆర్ ప్రభుత్వం అమాయకులైన రైతులకు బూచి చూపి వారి భూములను అడ్డగోలు ధరలకు లాక్కుందని నేడు ధరలు ఎకరానికి కోటి 50లక్షలు ఉన్నాయని నాటి ప్రభుత్వం రైతులకు 9లక్షల 95వేలు ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఇప్పుడు రైతులను అరిగోస పెట్టుకుంటున్నారని ఆయన ఆవేదన చెందారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం వారికి అన్ని సౌకర్యాలు కల్పించాలని నేటి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాటను తప్పకుండా అమలు చేసి తీరాలని ఆయన అన్నారు. రైతులకు నాటి ధర ప్రకారంగా వంద గజాలే ఇస్తామని అన్నారు. కాని నేటి ధర చూసుకున్నట్లయితే రైతులు బాగా నష్టపోయారని వారికి 200 గజాల ప్లాటు ఇవ్వాలని అన్నారు. టెక్స్‌టైల్ పార్కు ఇండస్ట్రీయల్ త్వరితగిన అభివృద్ధి చెందాలంటే స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఇద్దరు మంత్రులు కొండా సురేఖ, దనసరి సీతక్క ఈ ముగ్గురు కలిసి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత తీసుకొని భూములు కోల్పోయిన ప్రతి రైతు కుటుంబానికి ఉద్యోగం 200 గజాల ప్లాట్లు, వారికి కావల్సిన అన్ని సౌకర్యాలు కల్పించాలని రైతుల పుణ్యం కట్టుకోవాలని ఆయన సూచించారు. లేదంటే భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో దీనిని ఒక సవాల్‌గా తీసుకొని కేంద్ర స్థాయిలో ఉద్యమిస్తామని రైతుల పక్షాన నిలబడి వారికి ఇచ్చిన హామీలు నెరవేరే వరకు ఒక ఉద్యమంలా చేపడుతామని వారికి అండగా నిరంతరం ఉంటూ ఒక ఉప్పెన లాగా ఉద్యమిస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో వరంగల్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి మొలుగూరి శ్రీనివాస్, సంగెం మండల బిజెపి అధ్యక్షుడు కుమారస్వామి, పరకాల నియోజకవర్గ బిజెపి కన్వీనర్ ములుక ప్రసాద్ తదితర బిజెపి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# తెలంగాణ విలీనంపై మాట్లాడే హక్కు బిజెపికి లేదు

హన్మకొండ జిల్లా బ్యూరో-ప్రభాతవార్త:

తెలంగాణ విలీనం దినోత్సవంపై మాట్లాడే హక్కు బిజెపికి ఎంతమాత్రం లేదని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు అన్నారు.ఈ నెల 11 నుండి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా హన్మకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభ ఘనంగా నిర్వహించారు.అంతకుముందు స్థానిన అంబేద్కర్ సెంటర్ నుండి బాలసముద్రం సిపిఐ జిల్లా కార్యాలయం వరకు సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఆదరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభలో శ్రీనివాస్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.తెలంగాణ సాయుధ పోరాటం ద్వారానే ప్రజలకు స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు లభించాయని కానీ తెలంగాణ సాయుధ పోరాటం చరిత్రను పాలకులు వక్రీకరిస్తున్నారని అన్నారు.సెప్టెంబర్ 17ను తెలంగాణ విలీన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎన్ జ్యోతి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట భిక్షపతి, మద్దెల ఎల్లేష్, రాష్ట్ర సమితి సభ్యులు మంద సదాలక్ష్మి, కర్రె లక్ష్మణ్, మునిగాల భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# పర్వతగిరిలో జిల్లా శ్రీనివాస్‌కు ప్రజాసంఘాల సన్మానం

పర్వతగిరి, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త

పర్వతగిరి మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం పట్టణ అధ్యక్షునిగా



ఇటీవల ఎన్నికైన జిల్లా శ్రీనివాసుకు సోమవారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య,ఆర్ఎస్పి జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, పర్వతగిరి అంబేద్కర్ సంఘం మాజీ మండల అధ్యక్షుడు సీనియరన దళిత నాయకులు జంగిలి భాస్కర్, బీసీ సంఘం జిల్లా నాయకులు మామిళ్ల చెన్నయ్య, మాదిగ ఐక్య సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బోట్ల భాస్కర్, దళిత సంఘాలు, నాయకులు బొట్ల కనకరాజు, చిన్నపెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

ములుగు జిల్లా, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త :

కలెక్టర్ కార్యాలయం ఆవరణలో జరగనున్న ప్రజా పాలన దినోత్సవ వేడుకల మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తిచేసామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17వ తేదీ ఉదయం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. పండగ వాతావరణంలో ప్రజా పాలన దినోత్సవం ఘనంగా జరుపుకోవాలని గ్రామ పంచాయితీలలో ప్రత్యేక అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాలని సూచించారు.

# జాతీయ స్థాయి కరాటే పోటీలో పథకాలు

పరకాల,ప్రభాతవార్త:

దమ్మిక కాయ్ షిటోరియు కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం కరీంనగర్‌లోని అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో జాతీయ స్థాయి ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ నిర్వహించారు.ఈ టోర్నమెంట్‌కు స్థానిక క్రియేటివ్ కరాటేకు చెందిన విద్యార్థులు పాల్గొని వివిధ పథకాలు సాధించారని ఆ క్లబ్ వ్యవస్థాపకుడు మాడ సంపత్ తెలిపారు.సబ్ జూనియర్ బాలుర స్పారింగ్ విభాగంలో బుర్ర ఉమామహేశ్వర్ బంగారు,జూనియర్ బాలుర విభాగంలో తేజ వెండి,సీనియర్ స్పారింగ్ విభాగంలో ఆదిత్య బంగారు పథకం సాధించగా సబ్ జూనియర్ బాలికల విభాగం స్పారింగ్ పిట్ట అన్విశా సేన బంగారు.జూనియర్ బాలికల విభాగంలో బుర్ర ఆరాధ్య బంగారు.లక్కం అమూల్య కాంస్య పథకం సాధించారు.విజేతలను కాయ్ తెలంగాణ అధ్యక్షుడు అప్ప శ్రీనివాస్,ప్రధానకార్యదర్శి నరేందర్,కోశాధికారి సాయికుమార్,రెఫ్రి కమిషన్ చైర్మన్ పి పాపయ్యలు అభినందించారు.

# ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రభాతవార్త- బాలసముద్రం:



ఆర్టీసిలో సిఐటియు అనుబంధ సంస్థ అయిన స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు హన్మకొండ, వరంగల్ 1, వరంగల్ 2 డిపోలలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగాన్ని పురస్కరించుకొని ఎస్‌డబ్ల్యూఎఫ్ రీజనల్ కార్యదర్శి ఎల్లయ్య మాట్లాడుతూ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ కార్మిక సమస్యల పరిష్కారంపై ముందుంటుందని ఐకక్య ఉద్యమాల కోసం కృషి చేస్తూ కార్మిక సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. ప్రభుత్వం కార్మిక సమస్యలైన మిగిలిన బాండ్ పైసలు, ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేయడం, కార్మిక హక్కుల కోసం యూనియన్లను అనుమతించడం, 2021 పీఆర్సి చేయాలని, కార్మికులందరికి ఉద్యోగ భద్రత కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలు, వటి ఏరియర్స్ తదితర డబ్బులు వెంటనే చెల్లించాలని, ఆర్టీసికి ప్రభుత్వం ఇవ్వవలసిన 6332 కోట్లు తక్షణమే ఆర్టీసికి చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ 1 డిపో అధ్యక్ష కార్యదర్శులు ఉపేంద్రచారి, యాదగిరి, ఎన్ శ్రీనివాస్, సిహెచ్ యాదగిరి, డి.సంపత్, వి.అరుణకుమారి, రమేష్, కే.వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీఆర్‌పీఎఫ్ చెక్కుల పంపిణి

శాయంపేట, సెప్టెంబర్ 16,ప్రభాతవార్త

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 13మంది లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయ సమావేశ మందిరంలో పంపిణి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆపదలో సీఎం సహాయనిధి ద్వారా పేద ప్రజల జీవితంలో వెలుగులు నింపుతుందని అన్నారు. మానవత దృక్పథంలో సీఎం రేవంత్‌రెడ్డి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీపీవో రమాకాంత్, డీడబ్ల్యూవో రాజమణి, ఏసీపీ కిషోర్‌కుమార్, ఎంపిడివో ఫణిచంద్ర, తహసీల్దార్ సత్యనారాయణ, పరకాల మార్కెట్ వైస్ చైర్మన్ మారెపల్లి రవిందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, నాయకులు చల్లా చక్రపాణి, పోలపల్లి శ్రీనివాస్‌రెడ్డి, చింతల రవిపాల్, మారెపల్లి కట్టయ్య, రాజు, రాజేందర్, మస్కే కుమార్, పంచగిరి నర్సయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

మొదటి పేజి తరువాయి...

సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17వ రోజును రాష్ట్ర ప్రభుత్వం అదికారికంగా ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహించుటకు ఆదేశాలు జారీచేసిందని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పతాకావిష్కరణ చేయాలని తెలిపారు. ప్రజాపాలన దినోత్సవ వేడుకలను కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించుటకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మొదటగా జాతీయగీతం ఆలపించిన తర్వాత, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ముఖ్య అతిధిచే ప్రసంగం ఉంటుందని తెలిపారు. మైక్ ఏర్పాట్లు చేయాలని, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు కలిగి ప్రసంగానికి అవాంతరం కలుగకూడదని కలెక్టర్ ఆదేశించారు. ఉదయం 10 గంటలోగా ఉద్యోగులు అందరూ కార్యాలయానికి హాజరు కావాలని పేర్కొన్నారు. అలాగే ప్రోటోకాల్, షామియా మొదలగు వాటికి సంబంధించినవి చూసుకోవాలని ఆర్డీవోలకు కలెక్టర్ సూచించారు. అంబులెన్స్, ప్రథమ చికిత్సకు సంబంధించిన మందులు కానీ ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబుటులో ఉంచుకోవాలని వైద్య అధికారులను ఆదేశించారు. తహశీల్దార్లు అందరూ



అందుబాటులో ఉండాలని కలెక్టర్ సూచించారు. గ్రామ పంచాయతీలో పంచాయతీ సెక్రెటరీలు జెండా ఎగురవేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి సమస్యలు రాకూడదని వస్తే వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. అంతకుముందు కలెక్టరేట్ పరిసరాలను కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు పి.రాంబాబు, గౌతంరెడ్డి, జగిత్యాల, మెట్‌పల్లి ఆర్డీవోలు మధుసూదన్, శ్రీనివాస్, డిపీఓ రఘుచందర్, కలెక్టరేట్ ఏవో హన్మంతరావు, జిల్లా వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం

**- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**

**కరీంనగర్,ప్రభాతవార్త** రోటరీ క్లబ్ కరీంనగర్ చేస్తున్న సేవలు అభినందనీయమని, సేవా కార్యక్రమాల్లో రోటరీ క్లబ్‌కు ప్రత్యేకత ఉందని కరీంనగర్ ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. రోటరీ క్లబ్ కరీంనగర్ ఆధ్వర్యంలో సోమవారం చైతన్యపురి మహాశక్తి ఆలయంలో నిర్వహించిన తోపుడు బండ్ల పంపిణీ కార్యక్రమానికి బండి సంజయ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని రోటరీ క్లబ్ కరీంనగర్, రోటరీ క్లబ్ మొయినాబాద్ సహకారంతో పది తోపుడు బండ్లను వీధి వ్యాపారులకు బండి సంజయ్ ద్వారా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేంత్రి మంత్రి బండి సంజయ్ కుమార్ వీధి వ్యాపారులతో మాట్లాడుతూ.. రోజువారి ఆదాయం ఎలా ఉంటుంది, మీ కుటుంబ పోషణ సరిపోతుందా, అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోటరీ క్లబ్ అందించిన తోపుడు బండిని కుటుంబ పోషణకు ఉపయోగించుకోవాలని సూచించారు. అలాగే ఇంజనీర్స్ డేను పురస్కరించుకొని ఇంజనీర్‌లు జీవి కిషన్, పవన్ కృష్ణ, కిరణ్



కుమార్, అరవింద్, రామేందర్, రాజశేకర్‌లను కేంద్ర మంత్రి బండి సంజయ్ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ పాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ డి.కె.ఆనంద్, రోటరీ క్లబ్ కరీంనగర్ అధ్యక్షుడు జి.వెంకట కిషన్, కార్యదర్శి పాక పవన కృష్ణ, మాజీ కార్పొరేటర్ చీటీ రామారావు, రామ్ మోహన్ రావు, ఆనంద్ కుమార్, పనుల తిరుపతి, ప్రభాకర్ రావు, చందర్ లక్ష్మీనారాయణ, ఆంజనేయులు, రాజేందర్, తిరుపతి, రోటరీ క్లబ్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ నుంచి రేషన్‌కార్డుల జారీ సర్కార్ కీలక ప్రకటన

**జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వ ఎన్నో ఏళ్లుగా వివిధ కారణాల దృశ్య అర్హత ఉండి తెల్ల రేషన్‌కార్డు జారీ కానీ నిరుపేద కుటుంబాలకు రేషన్‌కార్డుల జారీ ప్రక్రియపై రేవంత్‌రెడ్డి సర్కార్ కీలక ప్రకటన చేసింది అర్హులైన నిరుపేద కుటుంబాలను వారందరికీ అక్టోబర్ నుంచి రాష్ట్రంలో రేషన్‌కార్డులు మంజూరు చేయనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. రేషన్‌కార్డులు హెల్త్ కార్డులు వేర్వేరుగా జారీ చేయనున్నట్లు ప్రకటించింది. రేషన్‌కార్డుల జారీ ప్రక్రియపై ఏర్పాటు చేసిన కేబినేట్ సబ్ కమిటీ తాజాగా నిర్ణయంపై అర్హత కలిగిన కుటుంబాలు ప్రభుత్వ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందించే అన్ని ఉచిత పథకాలను తెల్ల రేషన్‌కార్డు కీలకపాత్ర పోషించడం వలన ఇన్ని రోజులుగా ఎదురుచూస్తున్న అర్హత గల నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం నిర్ణయం ప్రయోజనం చేకూరనుంది.




# మినీ సామిల్లు.. అక్రమ కలపకు కేంద్రాలు

**- పల్లెల్లో అనుమతులు లేకుండా నిర్వహణ**

**- అక్రమంగా కరెంట్ కనెక్షన్‌తో సామిల్లు - అటవీ కలపంతా సామిల్లల్లో నిల్వలు**

**- ఫర్నిచర్‌గా తయారు చేసి పట్టణాలకు - అధికారులకు తెలిసిన పట్టించుకోని వైనం**

**కోనరావుపేట,ప్రభాతవార్త** అటవీ సంపదను కాపాడుకునే బాధ్యత అందరి పై ఉన్నప్పటికి, కొందరు మాత్రం ధనార్జనే ధ్యేయగా అక్రమాలకు పాల్పడుతున్నారు. అటవీ ప్రాంతంలో ఉన్న చెట్లను నరికి వేసి, వాటిని మినీ సామిల్లకు(దూగోడ మిషన్ల కేంద్రాలు) తరలించి, ఫర్నిచర్‌లుగా తయారు చేసి సొమ్ము చేసుకుంటున్నారు. అంతేకాకుండా వాటి నిర్వహణ కోసం అక్రమంగా కరెంట్ వినియోగం కూడా చేస్తున్నారు. ఇదంతా అటవీ ప్రాంతాల సమీప గ్రామాలతో పాటు ఇతర గ్రామాల్లో ఈ కేంద్రాలు పుట్టగోడుగుల్లా పుట్టుకుచ్చాయి. కొందరైతే వీటినే వ్యాపార కేంద్రాలుగా మార్చుకోని నిత్యం వ్యాపారం కొనసాగిస్తున్నారు. ఇదంతా అధికారులకు తెలిసినప్పటికి అటు వైపు కన్నెత్తి చూడడం లేదనే విమర్శలు బహిరంగానే వినిపిస్తున్నాయి. అడపదడప దాడులు నిర్వహించినప్పటికి, నామమాత్రం చర్యలు చేపట్టి చేతులు దులుపుకుంటున్నారనే ఆపవాదును సైతం మూటకట్టుకుంటున్నారు. కోనరావుపేట మండలంలో అటవీ ప్రాంతం విస్తరంగా ఉండడం, జిల్లా కేంద్రానికి అతి సమీపంలో ఉండడంతో అక్రమ కలపకు వ్యాపారులు తెరలేపారు. దీంతో అటవీ ప్రాంతంలో చెట్ల నరికివేసి, వాటిని మినీ సామిల్లకు తరలించి, ఫర్నిచర్ తయారు చేస్తున్నారు. రాజన్న సిరిసిల్ల పరిధిలోని సిరిసిల్ల–వేములవాడ రేంజ్‌లు కోనరావుపేట మండలంలో అటవీ ప్రాంతమంతా ఉంది. అందులో దట్టమైనా అటవీ ప్రాంతమంతా మరిమడ్ల, వట్టిమల్ల, నిమ్మపల్లి, ఎగ్లాస్‌పూర్, శివంగాలపల్లి, ధర్మారం, నిజామాబాద్ గ్రామాల సమీపంలో అటవీ ప్రాంతం ఉంది. వీటి గ్రామాల్లో మినీ సామిల్లు ఉన్నాయి. వీటితో పాటు మామిడిపల్లి, వెంకట్రావుపేట, కొండాపూర్, పల్లిమక్త, సుద్దాల, నాగారం, కోనరావుపేట గ్రామాల్లో మినీ సామిల్లు ఉన్నాయి. వీటికి ఎలాంటి ఫారెస్ట్ అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న పట్టించుకునే



వారే కరువయ్యారు. మూడు రోజుల క్రితం కోనరావుపేట, నిజామాబాద్ గ్రామాల్లో ఫారెస్ట్ అధికారులు దాడులు నిర్వహించి, భారీగా టేకు కలప దుంగలను స్వాధీనం చేసుకోని, కేసులు నమోదు చేశారు. ఒక రోజే రెండు గ్రామాల్లో దాడులు నిర్వహిస్తేనే భారీగా కలప పట్టుకున్న అధికారులు, మిగితా గ్రామాల్లో దాడులు నిర్వహిస్తే, ఇంకా ఎంత కలప పట్టుపబడుతుందో అర్థమౌతుంది. అటవీ ప్రాంతంలో చెట్లను నరికి వేసి, తీసిన టేకు దుంగలను రూ.100ల నుంచి రూ.300లకే కొనుగోలు చేసి, సోఫాకు రూ.12 వేలు, డైనింగ్ టెబుల్ రూ.25 వేలు, టిఫాయిలు, చైర్లు, టెబుళ్లు తయారు చేసి రూ.వేలల్లో విక్రయిస్తున్నారు. తయారు చేసిన వాటిని సిరిసిల్ల, సిద్దిపేట, కామారెడ్డి, వేములవాడ, కరీంనగర్ పట్టణాలకు అర్థరాత్రి పూట తరలించి, సొమ్ముచేసుకుంటున్నారు. ఈ వ్యాపారం రాత్రి పూట నిత్యం సాగుతున్నప్పటికి, వాటిని నివారించడంలో అటవీశాఖ పూర్తిగా విఫలమైందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అటవీశాఖ అధికారులు స్పందించి, అనుమతులు లేకుండా పల్లెల్లో నిర్వహిస్తున్న దూగోడ మిషన్ల పై దాడులు నిర్వహించి, అక్రమంగా నిల్వ ఉంచిన కలపను కాపాడాలని పర్యవరణ ప్రేమికులు కోరుతున్నారు.

## నిర్ణీత సమయానికి విగ్రహాలను తరలించాలి


మొదటి పేజీ తరువాయి...



సోమవారం నిమజ్జనం చేయనున్న మానేరు తీరాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్‌లు కాంగ్రెస్ పార్టీ నియోజకర్గ ఇంచార్జి కెకె మహేందర్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీలు మాట్లాడుతూ మంగళవారం నిర్వహించనున్న నిమజ్జన వేడుకల భక్తి శ్రద్దల మధ్య నిర్వహించాలన్నారు. నిర్ణీత సమయంలో తప్పని సరిగా విగ్రహలను నిమజ్జనానికి తరలించాలని తెలిపారు. నిమజ్జనం కార్యక్రమం ప్రశాంతంగా జరిగేలా ప్రజా ప్రతినిధులు, యువకులు ప్రతి ఒక్కరు సహకరించానలి వారు కోరారు. అధికారులు సూచించిన మేరకు సౌండ్ బాక్సులు పెట్టుకోవాలని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్ళి వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మీర్జా ఫసహత్ అలీబేగ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

### తిరుపతి ఎక్స్ప్రెస్ హాల్టింగ్ చేయాలని

## కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి వినతి



**ఓదెల,ప్రభాతవార్త :** ఓదెల మండల కేంద్రంలో జిల్లాలోనే పురాతనమైన అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయం కలదు ఈ దేవాలయ దర్శనానికి ఇతర రాష్ట్రాలు మహారాష్ట్ర చత్తిస్‌గడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. ఇక్కడికి వచ్చిన భక్తులు తిరుమల తిరుపతి దేవాలయానికి వెళ్ళడానికి భక్తుల సౌకర్యం కొరకు ఓదెల రైల్వే స్టేషన్ లో కరీంనగర్ నుండి తిరుపతికి వెళ్ళే, తిరుపతి నుండి కరీంనగర్‌కు వెళ్లే 12761,12762 నెంబర్ గల ఎక్స్ప్రెస్ రైలు హాల్టింగ్ కు కృషి చేయాలని అదేవిధంగా అజ్ని నుండి కాజిపేట్, కాజిపేట నుండి అజ్ని 17035,17036 ఎక్స్ప్రెస్ రైలు పునరుద్ధరించాలని కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్ కు వినతి పత్రం అందజేసిన ఓదెల మండల హిందూ వాహిని అధ్యక్షులు శాతల్ల కుమార్ తో పాటు ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి మెరుగు భీష్మచారి క్యాతం సత్యనారాయణ, మెరుగు సారంగం, తుమ్మ మధుకర్, మేకల రవి, రాచర్ల అశోక్, మేకల ఆశీకుమార్, తదితరులు ఉన్నారు.

## జాతీయ పక్షిని కాపాడిన యువకులు

**చందుర్తి, ప్రభాతవార్త:** చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో ఊర చెరువు కట్ట ప్రాంతంలో కాలుకు గాయమై ఇబ్బంది పడుతున్న జాతీయ పక్షి (నెమలి)ని బండపల్లి గ్రామానికి చెందిన నాగరాజు, బొంగు వేణు, మనిసాగర్ అనే యువకులు చేరదీసి అటవీ శాఖ సెక్షన్ అధికారి అన్వర్ హుస్సేన్‌కు సమాచారం ఇవ్వడంతో సెక్షన్ అధికారి జాతీయ పక్షికి వైద్యం చేసి అటవీ ప్రాంతంలో వదిలి పెట్టారు. జాతీయ పక్షి నెమలిని కాపాడిన యువకులను అటవీ శాఖ అధికారులు అభినందించారు.

